నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

హైదరాబాద్

గురువారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

డీసీఎం ఢీ కొని డిగ్రీ విద్యార్థిని మృతి..

నవతెలంగాణ-ధూల్ పేట్

ద్విచక్ర వాహనం పై వెళ్తున్న వారిని డీసీఎం ఢీ కొని డిగ్రీ విద్యార్థిని మృతి చెంది, తండ్రి తీవ్ర గాయాలైన సంఘటన కుల్సుం పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జియాగూడ జోషి వాడి ప్రాంతానికి చెందిన బాబుమియా కూతురు నౌసీన్ బేగం(19)విద్యార్థిని. హుస్సేన్ అలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతుంది. బుధవారం సాయంత్రం కళాశాల నుండి ఇంటికి కూతురును బజాజ్ చేతక్ ద్విచక్ర వాహనం పై తీసుకువస్తున్నాడు. ఈ క్రమంలో పురాణ పూల్ మూసీ బైపాస్ మూసి చాయి వాల షాప్ సమీపంలో ముందుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి డీసీఎం ఢీ కొట్టడంతో విద్యార్థిని వాహనం ముందు చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన చేరుకుని పరిశీలించి, తండ్రి చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పరిస్తితి విషమంగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. విద్యార్థిని మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన యాదవెల్లి వెంకటస్వామిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధికార ప్రతినిధి కోటం అనిల్ కుమార్, జూబ్లీహిల్స్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సామల పునీత్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



మహిళలకు పని ప్రదేశంలో భద్రత కల్పించాలి



- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఉపాధి ద్వారా తమ జీవితాలను ఉజ్వలంగా మార్చుకుంటున్నా తరుణంలో మహిళలకు వేధింపులు, వివక్ష, శారీరక హాని జరుగుతున్నదని, భయం భయంతో పని చేస్తున్నారని, పని ప్రదేశాలలో మహిళలకు భద్రత లేకుండా పోతున్నదని బ్యాంకు మహిళా ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళాలకు పని ప్రదేశంలో భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్ నగర్, లిబర్టీలోని ఇండియన్ బ్యాంకు జోనల్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో కోల్ కతా జూనియర్ డాక్టర్ హత్యను నిరసిస్తూ హైదరాబాద్ నగరానికి చెందిన వివిధ బ్యాంకు మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. జూనియర్ డాక్టర్ కు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించి, నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ మహిళలపై భయంకరమైన హింసాత్మక దాడులను నిరోధించాలని, దోషులను మరింత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కోల్ కతా ఘటన జరిగిన తరువాత వెంటనే స్పందించక పోవడమే కాక, నిందితులను రక్షించే విధంగా తీసుకున్న చర్యలు మరింత గర్హనీయమని అన్నారు. నిజం రాబట్టడానికి వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ను కస్టోడియల్ విచారణ చేపట్టాలని, సంఘటన జరిగిన తరువాత సెమినార్ హాల్ గోడను కూల్చివేయడం పలు అనుమానాలకు తావిస్తోందని, సీబీఐ ఆధ్వర్యంలో జరిగే ఈ విచారణను నిక్కచ్చిగా, వేగంగా దర్యాప్తు పూర్తి చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడే వారికి ఈ శిక్షలు ఒక హెచ్చరికగా ఉండాలని కోరారు. గత పది రోజులుగా దేశ వ్యాప్తంగా ఆస్పత్రులలో పని చేస్తున్న వైద్యులకు పూర్తి భద్రత కల్పించాలని కోరుతూ చేస్తున్న ఆందోళనకు బ్యాంకు ఉద్యోగుల పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య సంయుక్త కార్యదర్శి పి.వి.కృష్ణ రావు, ఉపాధ్యక్షురాలు జి.పద్మ, మహిళా అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు మీనాక్షి, రేఖ, మంజుల, సుప్రియ, సారా, సావిత్రి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ వెంటనే తీసుకురావాలి



- తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి వెంటనే వర్గీకరణ చేపట్టి ఆర్డినెన్స్ తీసుకురావాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్ దండోరా) రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ కోరారు. వెంటనే వర్గీకరణ చేపట్టాలని కోరుతూ అనేక మంది మాదిగ, మాదిగ ఉపకులాలు బుధవారం బషీర్ బాగ్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపకులాల ఐక్యవేదిక చైర్మన్ తూర్పాటి హనుమంతుతో కలిసి ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వగానే సీఎం ఎ.రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిగ, మాదిగ ఉపకులాలకు విద్యా ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఆంధ్ర, తెలంగాణ మాలలు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్‌కు పిలుపునివ్వడం సిగ్గుచేటు అన్నారు. బంద్ ల పేరిట ఆందోళనలు చేపడితే సహించేది లేదని అడ్డుకుంటామని హెచ్చరించారు. వర్గీకరణతోనే మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై తిరిగి మాలలు కోర్టులో కేసు వేసినా ఏలాంటి ఫలితం లేదని స్పష్టం చేశారు. ఎస్సీల సంక్షేమం, అభివద్ధికి మాదిగలతో మాలలు కలిసి రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంచాల యాదగిరి, జీడి నరసింహ, శనిగల యాదగిరి, ఆకారపు రుక్కమ్మ, బి.ఎన్.లక్ష్మి, బేడ, బుడగ జంగాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈప్ప జనార్ధన్, దక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంగేష్ పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్‌ను రూ. 6వేలకు పెంచాలి



- డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ ప్రెసిడెంట్ వల్లభనేని ప్రసాద్

నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌ను రూ. 4016 నుంచి రూ. 6 వేలకు పెంచాలని, ఎన్నికల మ్యానిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ ప్రెసిడెంట్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి బుధవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆయన హాజరై మాట్లాడుతూ వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 ఆర్పిడబ్ల్యుడి ప్రకారం వికలాంగులకు సకలాంగుల సమాన స్థాయికి కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలయినా ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణ వసతి కల్పించాలన్నారు. వికలాంగులకు కేటాయించిన ఉద్యోగాలు క్యాలెండర్ పద్ధతిలో భర్తీ చేసేందుకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలన్నారు. వికలాంగుల హక్కుల చట్టం చట్టం 2016ను పటిష్టంగా అమలు చేయాలి వికలాంగులకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో 5శాతం కేటాయించాలన్నారు. వెంటనే సమస్యల పై స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి భారతి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, కిరణ్ కుమార్, ఇమ్రాన్, కిషోర్, వెంకటేష్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

'వ్యక్తిగత దూషణలకు వేదికవుతున్న సోషల్ మీడియా'



- సామాజిక కార్యకర్త డాక్టర్ భద్ర

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాను రాను సోషల్ మీడియా వ్యక్తిగత దూషణలకు వేదికవుతున్నదని, సోషల్ మీడియాలో రోజు రోజుకు పెరుగుతున్న వ్యక్తిగత దూషణల నేపథ్యంలో సోషల్ మీడియాను కట్టడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని సామాజిక కార్యకర్త డాక్టర్ భద్ర అన్నారు. బుధవారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేణు స్వామి, సీనియర్ జర్నలిస్ట్ మూర్తి మధ్యలో జరుగుతున్న సోషల్ మీడియా యుద్ధంపై వ్యక్తిగత దూషణలపై వెంటనే సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేణు స్వామి కుటుంబం అకారణంగా ఆత్మహత్య చేసుకుంటానని చెప్పేసరికి ఒక్కసారిగా తెలుగు ప్రజలందరూ ఉలిక్కి పడ్డారని, దీన్ని చూసే కోట్లాది మంది తెలుగు ప్రజలు తమ బాధను వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తపరుస్తున్నారని ఆయన చెప్పారు. వేణు స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలోసామాజిక కార్యకర్తలు వెంకట నారాయణ, నర్సిరెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రిన్సిపాల్‌గా ఎస్.పద్మావతి బాధ్యతలు..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని గన్ ఫౌండ్రీ గవర్నమెంట్ మహబూబియా బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. పద్మావతి తెలిపారు. బుధవారం గన్ ఫౌండ్రీ లోని గవర్నమెంట్ మహబూబియా బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎస్ పద్మావతి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, ఎంఈసీ కోర్సు ఉన్నాయన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కషి చేస్తామన్నారు. కళాశాలలో విద్యార్థులకు విద్య బోధన అందించేందుకు లెక్చరర్స్, తగినంత ఫ్యాకల్టీ ఉన్నారని తెలిపారు. ప్రయివేటుకు దీటుగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నట్టు తెలిపారు.

మేటు స్వామి భౌతిక కాయానికి నివాళ్లర్పించిన జై సింహ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ డివిజన్ కుమ్మరి బస్తీలోని నివాసముంటున్న నాయకుడు మెట్టు శ్యామ్ (69) మంగళవారం రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న యువ నాయకులు ముఠా జై సింహ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకుడు పూస గోరఖ్నాథ్, ఉద్యమకారుడు గంట రాము,వాసు, వైలు, జగదీష్, టిల్లు, ప్రేమ్, చింటూ తదితరులు ఉన్నారు. .

దేవాదాయ శాఖ కార్యాలయంలో ఘనంగా బోనాలు



- హాజరైన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

బొగ్గులకుంటలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఆఫీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాబు శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాలకు దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంట్ కార్య దర్శి శైలజ రామయ్య, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఎం హనుమంతరావు పాల్గొని శ్రీ బంగారు మైసమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్లు కే.జ్యోతి, ఎంఎండీ కృష్ణవేణి, ఆర్‌జేసీ రామకష్ణారావు, డిప్యూటీ కమిషనర్ డి.కృష్ణ ప్రసాద్, ఆఫీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాబు శంకర్, వైస్ ప్రెసిడెంట్ నిఖిల్ రాజ్, టి.వెంకటేష్, అసిస్టెంట్ కమిషనర్లు, దేవాదాయశాఖ అధికారులు, ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని న్యాయవాదులకు రక్షణ కరువైంది..



- సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్

నవతెలంగాణ-ధూల్ పేట్

రాష్ట్రంలోని న్యాయవాదులకు రక్షణ కరువైందని సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఆగస్టు 24న సిటీ సివిల్ కోర్టులో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం కోర్టు ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల బోరబండ, సిద్దిపేట, జనగామలో న్యాయవాదులపై పోలిసుల వరుస దాడులు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సత్వర న్యాయం జరిపించేలా చొరవ తీసుకున్న న్యాయవాదుల పైన దాడులు జరుగుతున్నాయంటే సాధారణ ప్రజలపై ఇంకెన్ని దాడులు జరుగుతాయో అర్థం చేసుకోవచ్చన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ జిల్లాల్లోని బార్ అసోసియేషన్ ప్రతినిధులు సీనియర్ న్యాయవాదులు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ సివిల్ కోర్టు న్యాయ వాదులు, బర్కా రాజేష్ కుమార్, సుధాన్షు, విశాల్ సింగ్, ప్రవీణ రెడ్డి, జశ్వంత్ కౌర్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.



మహిళలు బతుకమ్మ ఆడేలా బతుకమ్మకుంటను పునరుద్ధరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి కోరారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

వాంబే ఇండ్ల గోడలకు ప్లాస్టిరింగ్ చేయించాలి

- సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్



నవతెలంగాణ-ధూల్ పేట్

జాహనుమ రవీందర్ నాయక్ నగర్ కాలనీలోని 36 వాంబె ఇండ్ల గోడలకు వెంటనే ప్లాస్టిరింగ్ చేయించాలనీ సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లోని ఇండ్లల్లో రెండో అంతస్తు చెత్తు(స్లాబ్), గోడలకు నీరు లీక్ అవడంతో కూలిపోయే పరిస్థితి నెలకొందని అధికారుల దష్టికి బాధితులు తీసుకెళ్లంగా ఇండ్లు కూలిపోయే పరిస్థితి ఉందని బాధితులకు నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 19 సంవత్సరాల క్రితం రవీందర్ నాయక్ నగర్ కాలనీలో 36ఇండ్లు వాంబే స్కీమ్ క్రింద నిర్మించారన్నారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్లాస్టిరింగ్ చేయకుండానే వదిలిపెట్టార న్నారు. ఈ విషయానికి జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారుల దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లగా పట్టించుకో లేదన్నారు. ఈ 36ఇండ్లు రెండో అంతస్తుని తీసివేసి ఒకటో అంతస్తు వరకు అయిన ప్లాస్టింగ్ మరమ్మతులు చేయాలని బాధితులు అధికారులు దష్టికి తీసుకెళ్లారన్నారు. కానీ ఇటీవల కురిసిన భారీ వర్షానికి స్లాబ్ నీరు కారుతున్న విషయం అధికారుల తెలుపగా జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు సర్వేలు చేయడం జరిగిందన్నారు. సమస్య పరిష్కారం చేయాలంటే 36 కుటుంబాలు ఆందోళన చెందే విధంగా అధికారుల పనులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు నోటీసులు ఇవ్వడం దారుణమన్నారు. రెండో అంతస్తు నుంచి ఒక అంతస్తు పైనుంచి తొలగించాలని మిగతా అంతా ప్లాస్టింగ్ మరమ్మతు చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారన్నారు. గత వర్ష కాలంలో ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు పాత నగరం ఇల్లు మరమ్మతులకు కేటాయించిన విషయం తెలిసిందేనన్నారు. కానీ ఇప్పటి వరకు ఆ విషయం గురించి ఊసేలేదని చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారుల చొరవ తీసుకోవాలన్నారు. ఒకవేళ అధికారులు నిర్లక్ష్యం చేస్తే బాధితులకు ఏమైనా ప్రాణాహాని జరిగితే దీని బాధ్యత పూర్తి జీహెచ్ఎంసీ, రెవెన్యూ ప్రభుత్వానిదే అని తెలిపారు. నాయకులు లాలూ నాయక్, శ్రీను, సురేష్, బాధ్యత కుటుంబాలు పాల్గొన్నారు.

నేతాజీ నగర్ ప్రజల సమస్యలు పరిష్కరిస్తా..



- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నేతాజీ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. బుధవారం గన్ ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో నేతాజీ నగర్ బస్తీలోని నాలా సమస్యను పరిశీలించారు. కార్పొరేటర్ ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న ఇండ్ల సమస్యలు, ఇంటి పన్ను ,కరెంటు బిల్లులు, సీసీ రోడ్లు, నాలా సమస్యలపై డిప్యూటీ మేయర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బస్తీ అంతటా కలయ తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వాళ్ల ఇండ్ల పట్టాలు వారి తండ్రి పేర్లపై ఉండడంతో తమ పేర్లను ఇండ్ల పట్టాలపై చేర్చి తమకు ఇంటి పన్ను మాఫీ చేయాలని కోరారు. 50 గజాల ఇండ్ల పై ఇంటి పన్ను లేదని జీవో ఉన్నా తమకు అమలు కావడం లేదని డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. తమతో జీహెచ్ఎంసీ అధికారులు ఇంటి పన్ను కట్టాలని ఒత్తిడి తేవడంతో కట్టినట్టు తెలిపారు. దీనిపై స్పందించిన డిప్యూటీ మేయర్ వెంటనే అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి వారి ఇంటి పట్టాల పై వారి పేరు చేర్చి ఇంటి పన్ను రద్దు చేయాలని ఆదేశించారు. జీరో కరెంట్ బిల్లు అమలాయ్యేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇంటి పట్టా విషయంపై రెవెన్యూ అధికారులు జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో పనిచేసి బస్తీవాసుల సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ విద్యాధర్‌ను ఆదేశించారు. వర్షాల సమయంలో నాలా పూర్తిగా నిండిపోయి ఇండ్లలోకి మురుగునీరు రావడం బాధాకరమన్నారు. తక్షణమే ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. తన పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రయినేజీ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ డాక్టర్ సురేఖ తెలిపిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని తనకు కొంత సమయం ఇవ్వాలంటూ బస్తీ వాసులను కోరారు. గతంలో నాలానిర్మాణానికి నిధులు కేటాయించి మరలా నిలుపుదల చేసిన విషయాన్ని కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై అధికారులతో చర్చించి నేతాజీ నగర్ బస్తీ వాసుల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. జీహెచ్ఎంసీ గోషామాల్ సర్కిల్ 14 డిప్యూటీ కమిషనర్ విద్యాధర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ సయ్యద్ ఉద్దీన్, సెక్షన్ అధికారి ముకేశ్ సింగ్, జలమండలి బీజీఎం కవిత, జీహెచ్ఎంసీ సర్కిల్ 14 ఏఈ వేణుగోపాల్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లు అమలు చేయాలి



- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-అంబర్‌పేట

రిజర్వేషన్ల వివాదానికి తెరదించాలంటే ప్రధాని మోడీ చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలోని అభినందన్ గ్రాండ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బీసీల సదస్సు జరిగింది. సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనగణనలో కులగణన చేస్తామని ప్రధాని ప్రకటించాలని అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ పోస్టులను ప్రయివేటీకరణ చేయడం దుర్మార్గమని, లేటరల్ విధానం ఎత్తివేయకపోతే దేశాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో లేటరల్ ఎంట్రీ పద్ధతి ద్వారా 45 మంది వివిధ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో భర్తీ చేయాలని నిర్ణయించడం దుర్మార్గమని, ఇది ఐఏఎస్, ఐపీఎస్ పోస్టులను ప్రయివేటీకరణ చేయడమే అవుతుందన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయకపోవడమే అవుతందన్నారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 1670 ఐఏఎస్, 1482 ఐపీఎస్ పోస్టులను యూపీఎస్సీ ద్వారా భర్తీ చేయకుండా దొడ్డి దారిన రాజకీయ కార్యకర్తలను భర్తీ చేయాలని కుట్ర చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలో భాగమే లేటరల్ ఎంట్రీ విధానమని, దీన్ని ఎత్తివేయకపోతే దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎ.రాఘవేందర్, వేముల రామకృష్ణ, టి.రాజ్‌కుమార్, నంద గోపాల్, గొరిగే మల్లేష్ యాదవ్, మట్ట జయంతి, ఉదయ్ నేత, జిల్లాపల్లి అంజి, నిఖిల్ పటేల్, పగిళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గూండా రాజకీయాలు చేస్తే ఊరుకోం..



నవతెలంగాణ-ధూల్ పేట్

గూండా రాజకీయాలు చేస్తే ఊరుకోబోమని బీఆర్ఎస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు ఇల్యాస్ ఖురేషి అన్నారు. బుధవారం హుస్సేని ఆలం చౌరస్తాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రైతు రుణమాఫీపై వ్యతిరేకత నుంచి దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నివాసాలపై దాడులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ఎమ్మెల్యే హరీశ్ రావు క్యాంపు ఆఫీసు పై దాడి చేయించడం సరికాదన్నారు. రుణమాఫీ పూర్తిగా చేయనందుకు సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 2018లో కొడంగల్ ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి రేవంత్ రెడ్డి మాట మార్చారని, ఇప్పుడు రుణమాఫీలో మాట తప్పడ మే కాకుండా హరీశ్ రావును రాజీనామా చేయమనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందని మండి పడ్డారు. ప్రజలకు న్యాయం చేయాలన్నదే ముఖ్యమన్నారు.

నవతెలంగాణ

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

గురువారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి



నవతెలంగాణ-ఓయూ

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బుధవారం న్యూ మెట్టుగూడ పార్క్‌లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి శారదామల్లేష్, మేకల సారంగపాణి ,రాచమల్ల కష్ణమూర్తి, ఎం ప్రభు గుప్తా, హరి వీరన్న,. మహేష్, వెంకటేష్ గౌడ్ పోచయ్య యాదవ్ ప్రకాష్ గౌడ్, శ్రీధర్ రావు, రాజేష్ నాయర్, అనిత, అనూష,రాజేశ్వరి, రవీందర్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వం'



నవతెలంగాణ-ఓయూ

బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదనిబహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం హబ్సిగుడ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో రాకముందు బీసీ డిక్లరేషన్‌లో 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇస్తామని హామీనిచ్చిందని తెలిపారు. అయితే దానికి భిన్నంగా ఇప్పుడు సుప్రీంకోర్టు నిబంధనలను ముందుకు తీసుకొస్తున్నదన్నారు. సుప్రీంకోర్టు నిబంధనలు మీకు ముందు తెలియదా అని ప్రశ్నించారు. గతంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ చూసుకుంటే 10 శాతం రాత్రికి రాత్రే బిల్లు పాస్ చేసి పెంచిన పరిస్థితి ఉందని..మరి అప్పుడు సుప్రీంకోర్టు నిబంధనలను గుర్తు రాలేదా అని అన్నారు. ప్రభుత్వాలు మారినా బీసీలను మోసం చేస్తునే ఉన్నారని చెప్పారు. కులగణన చేస్తామని చెప్పి.. ఇప్పుడు మూడు నెలలు.. ఆరు నెలలు పడుతదని సాకులు చెప్పడమేంటని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ఒకే రోజులోనే చేసిందని గుర్తు చేశారు.

ఓయూ పరిధిలో పీజీ సెమిస్టర్స్ వాయిదా

- రిజిస్ట్రార్ ప్రొ పి. లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు రిజిస్ట్రార్ ప్రొ పి. లక్ష్మీనారాయణ, పరీక్షల నియంత్రణాధికారి ప్రొ. ఎం రాములు ప్రకటించారు. M.Sc., M.A, M.Com, M.Com(IS), M.S.W, M.Lib.I.Sc, MJ PG II & IV సెమిస్టర్ల(CBCS - రెగ్యులర్, బ్యాక్‌లాగ్ అండ్ ఇంప్రూమెంట్) పరీక్షలు వాయిదా పడ్డాయి. యూజీసీ , జె ఆర్ ఎఫ్ అండ్ నెట్, TGSET 2024 పరీక్షల కారణంగా పీజీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు బుధవారం ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

జీహెచ్‌ఎంసీ సర్కిల్ 19కు బదిలీపై అధికారులు..

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

యూసఫ్ గూడాలో గల జీహెచ్‌ఎంసీ సర్కిల్ 19 టౌన్ ప్లానింగ్ అధికారులు 20 రోజుల క్రితం బదిలీ అయిన సంగతి తెలిసిందే. దాంతో 20 రోజులుగా అధికారులు లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే నూతనంగా టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా కష్ణవేణి భువనగిరి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ సూపరింటెండెంట్‌గా జి. నగేష్ చార్మినార్ నుంచి బదిలీపై యూసుఫ్ గూడా సర్కిల్‌కు రాగా.. ఏఎంఒహెచ్ గా మూసాపేట నుండి బదిలీపై డాక్టర్ పి. సాల్మన్ యూసుఫ్ గూడా సర్కిల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తీర్చేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.



సీనియర్ సిటిజెన్‌లకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

మొబైల్ టీ ఇండియా ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ఏడో వార్డులో బంజారా నగర్ పార్క్ వద్ద ప్రపంచ సీనియర్ సిటిజెన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శారీరకంగా బలహీనత ఉన్న వ్యక్తుల కోసం అవగాహన, స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సీనియర్ సిటిజెన్‌లకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.



చేనేతకారులను ప్రోత్సహించాలి

- నటి సౌమ్య జాను

నవతెలంగాణ-బంజారా హిల్స్

చేనేత కారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని టాలీవుడ్ వర్తమాన నటి సౌమ్య జాను అన్నారు.బుధవారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాల్‌లో ఏర్పాటైన హ్యాండ్ లూమ్ ఇండియా చేనేత వస్త్ర ప్రదర్శనను ఆమె నిర్వాహకులు జయేష్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారుల వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారుల నుంచి వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగుతూ మాట్లాడారు. భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని సౌమ్యా అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికీ వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. అనంతరం నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగనున్న ప్రదర్శనలో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

ఇన్‌స్పైర్ నామినేషన్ల నమోదుపై ముగిసిన వర్క్‌షాప్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ 2024-25 నామినేషన్స్ ప్రక్రియపై డీఈవో ఆర్.రోహిణి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్కూల్ యాజమాన్యాల ఉపాధ్యాయులకు ఓరియెంటేషన్ కమ్ వర్క్‌షాప్ ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించామని జిల్లా సైన్స్ అధికారి ధర్మేందర్ రావ్ తెలిపారు. ఈ ఓరియెంటేషన్‌లో మండల డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌లు పాల్గొన్నారు. వర్క్‌షాప్ సందర్భంగా ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్-2024 నామినేషన్ ప్రక్రియలో జిల్లాలోని అన్ని మండలాల పాఠశాలల నుంచి అయిదు నామినేషన్లు ఇన్‌స్పైర్ ఆన్‌లైన్ పోర్టల్ లేదా ఇన్‌స్పైర్ యాప్ ద్వారా నమోదు చేసేందుకు వచ్చేనెల 15వరకు అవకాశం ఉందని డిప్యూటీ ఈవో విజయలక్ష్మి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు గైడ్ టీచర్లకు నామినేషన్ చేయడానికి ప్రోత్సాహించాలని డిప్యూటీ ఈవో వెంకటేశ్వర్లు సూచించారు. విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తయారు చేయడానికి ఇన్ స్పైర్ అవార్డ్స్ మానక్ దోహదపడుతుందని డిప్యూటీ ఈవో ఆదిత్య వర్ధన్ తెలిపారు. ప్రతి పాఠశాలలో ఒక ఐడియా బాక్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని, నామినేషన్ చేసే ముందు పాఠశాల వివరాలు, ఎన్నికయిన విద్యార్థుల వివరాలు, వారి బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ వివరాలు , ప్రాజెక్ట్ పేరు, రైటప్ , సంసిద్ధంగా ఉంచుకోవాలని డీఎస్‌వో ధర్మేందర్ రావ్ సూచించారు. ప్రతి పాఠశాలలో ఇన్‌స్పైర్ రిజిస్టర్ మెయింటైన్ చెయాలని, ప్రతి స్కూల్ నుంచి తప్పనిసరిగా అయిదు నామినేషన్స్ ఇన్‌స్పైర్ వెబ్‌సైట్‌లో ఈనెల 31 లోపు పూర్తి చేయాలని, చివరి తేదీ వచ్చేనెల 15వరకు ఉంటుందన్నారు.



రక్షణ చర్యలు చేపట్టాలి : డిప్యూటీ మేయర్

నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ పరిధిలో ఇటీవల అకాల వర్షాల కారణంగా కొన్ని పెద్ద వక్షాలు నేలకొరిగాయి. దాంతో ప్రజల భద్రత దృష్టి లో పెట్టుకొని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ముందుచూపుగా చొరవ తీసుకున్నారు. అధికారులతో కలిసి, విద్యుత్ దీపాలకు, వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనిని విజయవంతంగా నిర్వహించారు. ఈ చర్యల ద్వారా, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.

హాస్టళ్లు, క్యాంటీన్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్‌ఎంసీ కమిషనర్ అమ్రపాలి ఆదేశాలతో ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం నగర వ్యాప్తంగా ఉన్న హాస్టళ్లు, క్యాంటీన్‌లలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోగల ప్రభుత్వ, ప్రయివేటు రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో తనిఖీలు చేసారు. 12 రెసిడెన్షియల్ విద్యాలయాలు/హాస్టళ్లలో తనిఖీలు చేపట్టారు. ఎల్బీనగర్ జోన్ లో ఒకటి, చార్మినార్ జోన్‌లో 4, ఖైరతాబాద్ జోన్‌లో ఒకటి, శేర్లింగంపల్లి జోన్ లో రెండు, కూకట్ పల్లి జోన్‌లో ఒకటి, సికింద్రాబాద్ జోన్‌లో మూడింటిని తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వంటగది, వంట సామాగ్రి, వాటర్ ట్యాంక్స్, స్టోరేజ్ ఏరియా, తయారు చేసిన ఫుడ్ ఐటమ్స్, రా మెటీరియల్, పారిశుద్ధ్య నిర్వహణ తదితరాలను



ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందం పరిశీలించింది. నిబంధనలు పాటించని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టళ్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించింది. ఈ తనిఖీలు 15 రోజులు పాటు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు.

ఆహార నాణ్యత ప్రమాణాలు, శుభ్రతపై తనిఖీలు నిర్వహించాలి

- జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆహార పదార్థాల నాణ్యతపై తనిఖీలు నిర్వహించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అడిషనల్, జోనల్ కమిషనర్‌లతో కమిషనర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించడంతో పాటు దోమల నివారణ, నియంత్రణ కార్యక్రమాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అన్ని హాస్టళ్లు, కోచింగ్ సెంటర్లు, క్యాంటీన్లు, ఆహార పదార్థాలు తయారీ చేస్తున్న కేంద్రాలను తనిఖీ చేయాలని, నాణ్యతా ప్రమాణాలతో కూడిన హైజనిక్ ఫుడ్ తయారు చేస్తున్నది, లేనిది పరిశీలించాలన్నారు. ఆహార పదార్థాల తయారీ గది శుభ్రంగా ఉండాలని, నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా అన్నది చూడాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా విద్యార్థులు, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఫుడ్ సెంటర్లు, హాస్టల్ యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలని సూచించారు. దోమల నివారణ చర్యలపై నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టాలని, చుట్టూ ఫాగింగ్ చేయడంతోపాటు దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

మంత్రికి పీటీఎల్స్ వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి సీతక్కను కలిసి రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్లందరినీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టుగా గ్రేట్ చేయాలని వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి, కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డి, మహిళా కార్యదర్శి డాక్టర్ భారతి ,అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ శంకర్ ,డాక్టర్ కరుణాకర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సుందర్, డాక్టర్ శంకర్, డాక్టర్ రఘు,డాక్టర్ సుమన్, డాక్టర్ మహేష్, డాక్టర్ నాగేందర్ ,డాక్టర్ కొండల్,డాక్టర్ లింగస్వామి, మహిళా కార్యదర్శి డాక్టర్ భారతి, పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన ఇండ్లను తొలగించాలి

- ఎమ్మెల్యే తలసానిని కోరిన జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం నివాసితులు

నవతెలంగాణ-బేగంపేట

తమ ఇండ్లు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఉందని, తమను ఆదుకోవాలని బన్సీలాల్‌పేట డివిజన్‌కు చెందిన జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కోరారు. బుధవారం ఐడీహెచ్ కాలనీలోని జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం చెందిన ప్రజలు బీఆర్‌ఎస్ బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు ఆధ్వర్యంలో వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. సుమారు 20 సంవత్సరాల క్రితం ఇండ్లను నిర్మించారని, వాటిలో 4,5,6,10 బ్లాక్ లలోని 144 ఇండ్ల పరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఇండ్లలోనే బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నామని, వెంటనే శిథిలావస్థకు చేరిన ఇండ్లను తొలగించి నూతనంగా



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఆయన త్వరలోనే సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి చేపట్టాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పార్టీ నాయకులు వెంకటరమణ, ఐడీహెచ్ కాలనీకి చెందిన వినోద్, సురేష్, గజ్జెల శ్రీనివాస్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

వెస్లీ కళాశాలాల ఆధ్వర్యంలో ర్యాలీ



నవతెలంగాణ-ఓయూ

వెస్ట్ బెంగాల్ లోని ట్రైనీ డాక్టర్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వెస్లీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలాల ప్రిన్సిపాల్ డా.బి.విమల్ సుకుమార్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్‌లోని వెస్లీ కళాశాల నుంచి ప్యారడైజ్ వరకు వెస్లీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఫ్ల కార్డ్స్ ప్రదర్శించారు. ఇక దేశంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ పరమైన చర్యలు చేపట్టాలని డా.విమల్ సుకుమార్ సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు సమాజం ఒక్కటిగా ఉంటు ఐక్య తతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యపకులు ,విద్యార్థులు, ఉద్యోగులు, ఎన్సీసి విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్‌లో ఇన్వెస్టీచర్ సెర్మనీ..



నవతెలంగాణ-ఓయూ

అల్వాల్ లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థలో బుధవారం ఇన్వెస్టీచర్ సెర్మనీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కే సదానంద్ , ప్రిన్సిపల్ కె. జ్యోతి సదానంద్ ముఖ్య అతిథులుగా విచ్చేసి నాయకులుగా ఎన్నికైన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కే. జ్యోతి సదానంద్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి, ప్రధానంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు కొనసాగాలని, తద్వారా లక్ష్యాలను అధిరోహించగలరని సూచించారు. నాయకులుగా ఎన్నికైన విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్కీ సామ్యూల్ ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌కు తీరనున్న నీటి కష్టాలు

- ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ప్రజల తాగునీటి కష్టాలు తీరనున్నాయని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా అదనపు నీటి విడుదల కానుందన్నారు. కంటోన్మెంట్‌కు అదనపు నీళ్ల ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందని ఎమ్మెల్యే వెల్లడించారు బుధవారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే కలిసి విన్నవించారు. ఈ మేరకు సీఎం తక్షణమే జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి తగిన ఆదేశాలు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు కంటోన్మెంట్ పరిధిలో ప్రస్తుతం రోజుకు 6.0 మిలియన్ గ్యాలన్స్ ప్రతి రోజూ (ఎంజీడీ) నీటిని మాత్రమే విడుదల చేస్తుండగా, ఇకపై ప్రతీ రోజూ 7.0 మిలియన్ గ్యాలన్ల నీటిని విడుదల చేయనున్నారని వివరిం చారు. దీంతో కంటోన్మెంట్ పరిధిలోని అన్ని బస్తీలు, కాలనీల్లో జీహెచ్ ఎంసీలో మాదిరిగానే రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేసే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే ఆనందాన్ని వ్యక్తం చేశారు చేశారు. గతంలో కంటో న్మెంట్‌కు అదనపు నీటి విడుదల కోసం అదనపు కనెక్షన్ చార్జీలు ఇవ్వాల్సిం దిగా రాష్ట్ర ప్రభుత్వం కండిషన్ పెట్టిందని.. ప్రస్తుతం కంటోన్మెంట్‌పై అదనపు కనెక్షన్ చార్జీల భారం లేకుండానే అదనపు నీటిని విడుదల చేయనున్నారని తెలిపారు. అదనపు నీటి విడుదలతో పాటు, కంటోన్మెంట్‌కు సంబంధించిన మంచినీటి బిల్లుల బకాయిల సమస్యలకు కూడా త్వరలోనే శాశ్వత పరిష్కారం చేయనున్నట్టు తెలిపారు. ఈ మేరకు అడిగిన వెంటనే కంటోన్మెంట్ ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడం పట్ల ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతలు బద్రీనాథ్ యాదవ్, సంకి రవీందర్, నర్సింగ్‌రావు, శ్యాంసన్ రాజు, అనిల్ కుమార్, పెద్దాల నర్సింహ, నగేశ్ తదితరులున్నారు.

పోలీస్ స్టేషన్‌ల ఎదుటే ఫుట్‌పాత్‌లపై పార్కింగ్..!



ఉస్మానియా విశ్వవిద్యాలయం పోలీసు స్టేషన్, ఇంకొక వైపు నల్లకుంట , చిలకలగూడ ట్రాఫిక్ పోలీసు స్టేషన్స్ ఉన్నాయి. అయితే మాకేంటి ? ఇక్కడే పార్కింగ్ చేస్తాం అన్నట్టుగా ఉంది కొందరి వాహనదారుల తీరు. వీటి ఎదుట ఫుట్ పాత్ ఉన్నా అది కనిపించదు... ఎందుకంటే అక్కడ నిత్యం పదుల సంఖ్యలో కార్లు ఫుట్ పాత్ స్థలం లో పార్కింగ్ చేసి ఉంటాయి. ఇంకా కొన్ని వాహనాలు రోజుల తరబడి ఇక్కడే పార్కింగ్ చేసి ఉన్నాయని విద్యార్థులు అంటున్నారు. ఇష్టారీతిన వాహనాలు పార్కింగ్ చేయడంతో ఇటు విద్యార్థులు అటు ప్రయాణికులు, బాటసారులకు రాకపోకలు సాగించడం ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా స్థానిక ట్రాఫిక్ పోలీసులు స్పందించి ఇక్కడ ఫుట్ పాత్‌పై అక్రమంగా తిష్టవేసిన వాహనాలు తొలగించాలని విద్యార్థులు ప్రయాణికులు కోరుతున్నారు. నవతెలంగాణ-ఓయూ

భారత్ బంద్‌కు మద్దతుగా అంసా ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ బుధవారం నిర్వహించిన భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) ఆధ్వర్యంలో బంద్ నిర్వహించి అనంతరం ఆర్ట్స్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి మాట్లాడుతూ. సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకుతో కులాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలనే దురుద్దేశ్యంతో బీజేపీ రాజకీయం చేస్తున్నదని తెలిపారు. రిజర్వేషన్ల వర్గీకరణ, క్రీమీ లేయర్ అంటూ రిజర్వేషన్లను ఎత్తేసే కుట్రకు బీజేపీ తెరలేపిందని ఆరోపించారు. మాల వ్యతిరేక విధానాలు పాటిస్తున్న బీజేపీని మాల ద్రోహిగా ప్రకటిస్తున్నామన్నారు. బీజేపీ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలనుకుంటే ఆర్టికల్ 341 సవరించి పార్లమెంటులో బిల్లు పెట్టి చేయాలని.. అలా కాకుండా రాష్ట్రాలకు అధికారాన్ని ఇస్తే పాలకులు తమకు అనుకూలంగా కులాలకు పట్టం కట్టి మిగిలిన కులాలను అణిచివేసే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి తక్షణమే సుప్రీం కోర్టు తమ తీర్పును పున:సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్‌ను అష్ట దిగ్బంధనం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల సత్తా చూపిస్తాం అని అన్నారు. అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వగానే అందులో ఏముందో చదవకుండానే మాదిగల ఓట్ల కోసం తక్షణమే ఆర్డినెన్సు తీసుకొస్తామని అన్నారని.. ఏ ప్రాతిపాదికన వర్గీకరణ చేస్తావు? ఒంటెద్దు పోకడలకు పోతే మాలల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంసా రాష్ట్ర నాయకులు రాహుల్ మధ్నూరి, దుగ్గి సురేష్, మంచాల శంకర్, గాజుల నవీన్, రఘు, సుధాకర్, కోరే మహేష్, రాకేష్, రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

గాడి తప్పిన ప్రొ. జయశంకర్ స్టేడియం నిర్వహణ

- ప్రొ.జయశంకర్ స్టేడియం వాకర్స్

నవతెలంగాణ-ఓయూ



లాలాపేట్ ప్రొ.జయ శంకర్ స్టేడియం నిర్వహణలో గాడి తప్పిందని ,ప్రొ.జయ శంకర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు వినతిపత్రం అందజేశారు. స్టేడియంలో పూర్తిస్థాయిలో పర్యవేక్షించే నాథుడు కరువైయ్యారని ,ఇక్కడ రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని వారు ఆయన దృష్టి తీసుకు వెళ్లారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డకట్ట వేసి గ్రౌండ్ నిర్వహణ గాడిలో పెట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. అనం తరం లాలగూడా ఇన్‌స్పెక్టర్ దృష్టికి కూడా ఈ విషయం తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మహేష్ , ధనరాజ్ , భాస్కర్ గౌడ్ , సుబ్బారాయుడు , రవి , కిషోర్ యాదవ్ , సుజన్ గౌడ్, మున్నా, వాకర్స్ పాల్గొన్నారు.

నాగరాజరాజేశ్వరి ఆలయ 32వ వార్షికోత్సవం

నవతెలంగాణ-బేగంపేట



సనత్ నగర్ డివిజన్‌లో నాగరాజరాజేశ్వరి ఆలయ 32వ వార్షికోత్సవ కార్యక్రమాలు డివిజన్ అధ్యక్షులు కోలను బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కోలను బాల్ రెడ్డి మాట్లాడుతూ నాగరాజ రాజేశ్వరి దేవి విగ్రహం ప్రతిష్టించి నేటికీ 32 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు.సుమారు 800 మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాడి ప్రవీణ్ రెడ్డి, జి.రాజు, పీయూష్ గుప్తా, బుచ్చిలింగం తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

- 1వ డివిజన్‌లో పర్యటించిన మేయర్ అజయ్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి ఒకటో డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సాధించాలని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్ కమిషనర్ జీ.రామలింగంతో కలిసి ఒకటో డివిజన్‌లోని మై విలాస్, క్రాంతి కాలనీ, ద్వారాక నగర్‌లో పర్యటించారు. రోడ్ల సమస్య డ్రయినేజీ సమస్యను పరిశీలించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్ కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య లాప్రోస్కోపి ఆస్పత్రి ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా పరిధిలోని హెచ్‌ఎంటీ మెయిన్ రోడ్డు స్నేహపూరి కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ సత్య లాప్రోస్కోపి ఆస్పత్రిని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తో కలిసి కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, మహంకాళి దేవాలయం ఛైర్మెన్ కృష్ణారెడ్డి, వీవీ రాజు, రాజిరెడ్డి, మామిడాల రాజిరెడ్డి, హెచ్‌ఆర్ మోహన్, రామ్ రెడ్డి, మహేష్ యాదవ్, నుతిలకంటి రాజు, టోనీ ఫ్రాన్సిస్, రమేష్ గౌడ్, అశ్వద్ధామా రెడ్డి, బండారి రఘు, కృష్ణ యాదవ్, సేవాదళ్ వెంకటేష్, క్రాంతి, ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-మల్కాజిగిరి, నేరేడ్‌మెట్

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్‌లో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ బుధవారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వర్షానికి డ్రయినేజీ ఓవర్ ఫ్లో కావడంతో మంచినీరు కలుషితమవుతుందని కార్పొరేటర్ దృష్టి తీసుకెళ్లారు. రోడ్డు గుంతల మయమైందని కొత్త రోడ్డు వేయాలని, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సమస్య త్వరగా పరిష్కరించాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, జలమండలి మేనేజర్ నవీన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, బాబు, కిషోర్, సంతోష్, జంగరాజు, దప్పు సాయి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి



నవతెలంగాణ-బోడుప్పల్

వర్షాలతో నగర ప్రజలు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావును బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కోరారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ అయోధ్య కాలనీ, సుమ కాలనీలో పర్యటించిన ఆయన రోడ్లపై వరదనీరు నిల్వ ఉండకుండా, చెరువులు, కుంటలు, డ్రయినేజీలో పూడికలు ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న మూడు రోజుల్లో నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల వద్ద ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ప్రభాకర్, వెంకన్న రమణారెడ్డి, కైసర్, అనిల్, కిరణ్, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, నరసింహ, బాల నర్సింహా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని జేఎల్ఎస్ఎన్ నగర్‌కు చెందిన ఎం. భాస్కర్ హార్ట్ ఎటాక్‌తో చనిపోయాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు జీఎస్‌వీ. సతీష్ కుమార్ రూ.19 వేలు, మయూరి మెడికల్ వారు రూ.19వేలను మొత్తం రూ.38వేలను భాస్కర్ కుమారుడు అక్షయ్ చదువుకు కోసం అందజేశారు. అక్షయ్ భాష్యం స్కూల్‌లో టెన్త్ క్లాస్ చదువుతుండడంతో స్కూల్ ఫీజులు కట్టడానికి ఆర్థిక సాయం చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నా, సంతోష్ రాందాస్, సంజయ్, రాజు, పాల్గొన్నారు

సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో షేక్ మీరా సంస్మరణ సభ



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలంలోని కొర్రెముల సుప్రభాత్ టౌన్‌షిప్ కమ్యూనిటీ హాల్‌లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ నాయకులు షేక్ మీరా సంస్మరణ సభను సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య అధ్యక్షత బుధవారం నిర్వహించారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ముందుగా షేక్ మీరా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళలర్పించి మౌనం పాటించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బుషెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ.. షేక్ మీరా సింగరేణిలో పని చేసినప్పుడు మోటార్ వెహికల్ డ్రైవర్లకు 24 గంటల పని విధానానికి వ్యతిరేకంగా పోరాడి 8 గంటల పని విధానం అమలు కోసం కృషి చేశారని చెప్పారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్, వైద్య సదుపాయాల కోసం ఎనలేని కృషి చేస్తున్న సమయంలో బ్రెయిన్ క్యాన్సర్ తో మరణించడం తమకు తీరని లోటని వాపోయారు. ఈ సందర్భంగా షేక్ మీరా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి గీస కనకయ్య, ఎస్.లక్ష్మీ నారాయణ,ఎం.రాజ నర్సు, రఫిక్, ప్రతాప్ సింగ్, మీరా ప్రసాద్, ట్.శ్రీనివాస్, చుక్కల నర్సయ్య, వై.సత్యనారాయణ, సరిజిత్ సింగ్, రామ రాజు, విట్ఠల్, వెంకట్ రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత మాటలు మానుకోవాలి



నవతెలంగాణ-ఘట్కేసర్, ఘట్కేసర్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలు మానుకోవాలని, రైతాంగాన్ని మోసం చేసి ఆరంభంలోనే తన చితిని పేర్చుకుంటుందని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం ఘట్కేసర్‌లోని ది ఘట్కేసర్ ఫార్మర్ సొసైటీ లిమిటెడ్‌లో దాదాపు 1230 మంది రైతులకు రూ.9 కోట్లు రుణమాఫీ చేయలేదన్నారు. రెండు నెలల క్రితమే ఆడిట్ పూర్తయినప్పటికీ ఆడిట్ జరగలేదని కుంటి సాకులు చెప్పి ఎగవేసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ విషయంలో బ్యాంకు ఎండీ క్లారిటీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలని, లేకపోతే భారతీయ జనతా పార్టీ తరపున మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని పాతాళంలోకి తొక్కే విధంగా తమ ఉద్యమ కార్యచరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, లక్ష్మారెడ్డి, పోచిరెడ్డి, ఏవో బాసిత్, రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

కబేళా నిర్వాహకులపై మేయర్ గరం గరం

- దుర్వాసన సంగతేంటని నిలదీత
- అధికారులు, కార్పొరేటర్లతో కలిసి పరిశీలన





నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న చెంగిచెర్ల (స్లాటర్ హౌస్) ద్వారా వెలువడుతున్న దుర్వాసనతో స్థానిక కార్పొరేషన్ ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని, దుర్వాసన రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నిర్వాహకులపై గరమయ్యారు. స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు బుధవారం కమిషనర్ జీ.రామలింగం, స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్‌తో కలిసి కబేళాలో పర్యటించిన మేయర్ అందులో జరిగే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. దుర్వాసన రావడానికి గల కారణాలపై వివరణ ఇవ్వాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్లలో సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో 23 ఏండ్ల క్రితం కబేళా ఏర్పాటు చేశారని తెలిపారు. ఇందులో కొన్ని రకాల నిబంధనలు పాటించని కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. నిర్వాహకుల అలసత్వంతో రాత్రి సమయాల్లో విపరీతమైన దుర్వాసన వస్తుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా కబేళా నిర్వహణ ఉండాలనే నిబంధనను పూర్తి స్థాయిలో విస్మరించడం వలనే ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు.

నిబంధనలను పరిశీలించాలని ఆదేశాలు..

చెంగిచెర్లలో ఉన్న కబేళాలో ఉన్న నిబంధనలు ఏంటో ఒకసారి పూర్తి స్థాయిలో పరిశీలించి నిర్వాహకుల నుండి వివరణ తీసుకోవాలని బోడుప్పల్ కమిషనర్ జీ.రామలింగాన్ని బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ ఆదేశించారు. మేయర్ ఆదేశాల మేరకు ఏటేటా కార్పొరేషన్‌కు చెల్లిస్తున్న పన్నుల వివరాలు, కబేళా లీజు, అందులో చేయాల్సిన పనుల జాబితా వివరాలను తక్షణమే కార్పొరేషన్ కార్యాలయంలో సమర్పించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీఎస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కొత్త కిషోర్ గౌడ్, కుర్రి శివశంకర్, కొత్త విక్రమ్ గౌడ్, కబేల నిర్వాహకుడు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.







నాచారంలో ఎమ్మెల్యే బండారి పర్యటన



నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్‌లో చిన్న వర్షానికి సైతం పలు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచి ఉండడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ఇంజనీరింగ్, జలమండలి అధికారులతో కలిసి బుధవారం నాచారం డివిజన్‌లో పర్యటించారు. మ్యాన్‌హెూల్‌లోని సిల్ట్ తొలగించకపోవడంతో తేలికపాటి వర్షానికి నీరు ఎక్కడికక్కడ నిలిస్తుందని మ్యాన్ హెూల్ పైకప్పులు తొలగించి అధికారులకు చూపించారు. ఈ విధంగా మ్యాన్ హెూళ్లలో సిల్ట్ నిండి ఉంటే వర్షపు నీరు, మురుగునీళ్లు ఎలా వెళ్తాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరానగర్‌లో ఉన్న ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి ఐదేండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు డిసిల్టింగ్ చేయలేదని డివిజన్ కార్పొరేటర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ట్రంక్ లైన్ మెయింటెనెన్స్ ఎవరు చూస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులను, ఎస్‌టీపీ అధికారులను, జలమండలి అధికారులను అడగగా మేము కాదంటే మేముకాదంటూ చెప్పడంలో ఎమ్మెల్యే అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ట్రంక్ లైన్‌లోని మ్యాన్ హెూల్ టు మ్యాన్ హెూల్ సిల్ట్ తొలగింపు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాచారంలో వారం లోపల సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. వారం తర్వాత కాలనీలో మళ్లీ పర్యటిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి, జలమండలి జీఎం సంతోష్, డీజీఎం సతీష్, ఇంజనీరింగ్ ఈఈ హరిలాల్, డీఈ రూప, ఇన్‌చార్జి ఏఈ శ్రవంతి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్, ఎంటమాలజీ ఏఈ రమేష్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

నాలా నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు కౌన్సిలర్ నడికొప్పు

ఉమానాగరాజ్ ముదిరాజ్ వినతి



నవతెలంగాణ- మేడ్చల్

నాలా నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ నడికొప్పు ఉమానాగరాజ్ ముదిరాజ్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి 44పై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల రోడ్డు పూర్తిగా గుంతలమయమై వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో తెలిపినట్లు వివరించారు. గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టే విధంగా ఎన్ హెచ్ 44 అధికారులను ఆదేశించాలని కలెక్టర్‌ను కోరినట్టు తెలిపారు. ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల 56 పిల్లర్ నెంబర్ వద్ద ఉన్న చెరువు నాలాను పూర్తిగా తాత్కాలికంగా కూడిపి వేయడంతో నీరు రోడ్డుపైకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. వెంటనే నూతన కల్వర్టును నిర్మాణం చేయాలని కోరారు. వీటిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కౌన్సిలర్ ఉమా నాగరాజ్ తెలిపారు.

ఎమ్మెల్యే మర్రికి కృతజ్ఞతలు తెలిపిన శ్రీనగర్ వాసులు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్,మల్కాజిగిరి

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీలోని ఇండస్ట్రియల్ ఏరియాలో సుప్రీం కెమికల్ కంపెనీలోని కెమికల్ వ్యర్థాలను శ్రీనగర్ కాలనీ డ్రయినేజీలో కలపడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, తమ సమస్యను పరిష్కరించాలని శ్రీనగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను ఎమ్మెల్యే పరిష్కరించడంతో శ్రీనగర్ కాలనీవాసులు మర్రి రాజశేఖర్ రెడ్డిని బుధవారం క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నిన్నరాత్రి సుప్రీం కెమికల్ కంపెనీలోని వ్యర్థాలను కాలనీ ఆవరణలో కాల్చేశారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ అధికారులతో మాట్లాడి కంపెనీ మీద చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, నయీం, మోయిన్, తదితరులు పాల్గొన్నారు.

మనుషులు, ప్రకృతి మధ్య వృక్ష రక్షా బంధన్

- సకల జీవకోటికి వృక్షాలే ఆక్సిజన్ ఇస్తాయి
- ప్రకృతిని రక్షించాల్సిన బాధ్యత అందరిదీ
- ప్రిన్సిపాల్ స్నేహలత



నవతెలంగాణ-ఘట్కేసర్

అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల బంధానికి ప్రతీక రాఖీ పండగ. జీవితాంతం ఒకరికొకరు రక్షణగా ఉండాలనే నమ్మకంతో అన్నలకు చెల్లెళ్లు, తమ్ముళ్లకు అక్కలు చేతికి రక్షాబంధనలు కడతారు. అయితే కేవలం రక్త సంబంధీకులే కాకుండా ప్రకృతి నుంచి కూడా రక్షణ ఉండాలనే సదుద్దేశంతో బుధవారం టీజీఎస్ డబ్ల్యూఆర్‌డీసీ మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు విద్యార్థులతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. బాలికలు చెట్లకు, మొక్కలకు రాఖీ కట్టి ప్రకృతి రక్షించాలనే సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా చెట్లను రక్షించాలని నినాదాలను చేశారు. చార్టులను ప్లాకార్డులను ప్రదర్శించి అందరినీ అబ్బురపరిచారు. ప్రకృతిని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఒక గేయాన్ని పాడారు. అనంతరం కళాశాల ఉపాధ్యాయ బృందం, బాలికలు వృక్షాలకు రాఖీలు కట్టారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్నేహలత మాట్లాడుతూ..సకల జీవకోటికి వృక్షాలు ఆక్సిజన్ అందిస్తాయని, ప్రాణవాయువును ప్రసాదించే చెట్లను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. మానవాళికి, ప్రకృతికి మధ్య అనుబంధం మరింత పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి స్నేహలత, బొటనీ డిపార్ట్మెంట్ హెడ్ డా ఎం. విజయలక్ష్మి , వైజయంతి , డాక్టర్ శివకుమారి,అథ్లెటిక్స్ కోచ్ బిక్షపతి యాదవ్,హ్యాండ్ బాల్ కోచ్ పద్మిని గుప్త అధ్యాపకులు విద్యార్థి బృందం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య ల్యాప్రోస్కోపి హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటీ నగర్‌లో డాక్టర్ సుధగాని శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ సుధగాని అలకానంద కొత్తగా ఏర్పాటు చేసిన 'శ్రీ సత్య ల్యాప్రోస్కోపి హాస్పిటల్'ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాధిక క్రాస్ రోడ్డు వద్ద ప్రొటెస్ట్ మార్చ్



నవతెలంగాణ-కాప్రా

మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు నిరసనగా గ్లోబల్ బ్లాక్ డే ను ఫాలో అవుతూ అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ఎన్జీవో ఆధ్వర్యంలో రాధిక క్రాస్ రోడ్స్ వద్ద ఒమేగా కాలేజ్ వారితో కలిసి కోల్‌కత్తాలో డాక్టర్‌పై జరిగిన అన్యాయంపై బుధవారం ప్రొటెస్టు మార్చ్ నిర్వహించారు. వీ వాంట్ జస్టిస్, నో సెక్యూరిటీ నో డ్యూటీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అభయ అధ్యక్షురాలు ధీరం ఉష మాట్లాడుతూ.. "కోల్‌కత్తాలో జరిగిన ఘటనలపై గవర్నమెంట్ చర్యలు తీసుకోవాలన్నారు. రూల్స్‌ను స్ట్రిక్ట్‌గా అమలు చేయాలన్నారు. దాడులు జరిగిన ప్రతీసారి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవడం లేదన్నారు. నిర్భయ లాంటి ఘటనలు ఎన్ని జరిగినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

'కాలం చెల్లిన వ్యర్థాలను పడేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామ శివారులో కాలం చెల్లిన వ్యర్థ పదార్థాలు పడేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. గ్రామ శివారులోని సర్వేనెంబర్ 80ప్రభుత్వ భూమిలోని నిర్మానుష్య ప్రదేశంలో వేసిన వ్యర్థాలతో మనుషులకు, పశువులకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సమీప గోదాముల నుండే వివిధ పదార్థాలను ఇక్కడ పడవేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. కాలం చెల్లిన శీతల పానీయాల బాటిల్లు ఉన్నాయని అన్నారు. వ్యర్థ పదార్థాలు పారబోసిన వారిని గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేయాలి : గడిప నాగయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆర్డినెన్స్ జారీ చేయాలని నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు గడిప నాగయ్య కోరారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంటనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బీసీల కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచిన తర్వాతే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ కనుమరుగైందని, రోజు రోజుకు పోలీసుల అరాచకాలు, థర్డ్ డిగ్రీ ఎక్కువైపోయాయని, అమాయక ప్రజలను పోలీసులు హింసిస్తు న్నారని, వీటిని వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.వర్గీకరణపై వెంటనే ఆర్డినెన్స్ తీసుకురావాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నర్సింగ్ క్లాత్ ఎంపోరియం శాఖలో సస్పెండ్ అయిన శ్యాంసుందర్, శ్యాంప్రసాద్ లకు పునర్ నియామకం చేపట్టి విధుల్లోకి తీసుకోవాలని, లేని యెడల వారికి పూర్తి ఫ్యామిలీ సెటిల్ మెంట్ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగునూరి బాలరాజు, ఉపాధ్యక్షులు జిలల్లా రామచందర్, కార్యదర్శి రతన్ శ్యాంసుందర్, కోశాధికారి బోగారపు వెంకటేశ్వ రరావు, ప్రచార కార్యదర్శులు రాజయ్య, శివకుమార్, అశోక్ పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాకి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆధ్వర్యంలో.. నేడు ఉదయం 11 గంటలకు గండి మైసమ్మ పరిధిలోని దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ మున్సిపల్, డివిజన్లు, వార్డుల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు - సభ్యులు, రైతు సంఘాల నాయకులు-సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

శ్రీశైలం గౌడ్‌ను కలిసిన నాయకులు, ప్రజలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్‌ని తన నివాసం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు బుధవారం కలిసి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలువురు నాయకులు నియోజకవర్గంలో అభివృద్ధి, తదితర సమస్యల గురించి మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

నూతన అసోసియేషన్ సభ్యులకు సత్కారం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ అవంతి నగర్ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నర్సింహా రెడ్డి.. కాలనీ వాసులు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌ను కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్‌ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి, వీరబాబు, దేవేందర్, సుశీల్, బ్రహ్మాచారి, శాంసన్ రెడ్డి, రాజు, రమేష్ చౌహాన్, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


పీఆర్‌టీయూటీఎస్ కూకట్‌పల్లి మండల అధ్యక్షులుగా వెంకటేశ్వర రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రోగ్రెస్సివ్ రికాగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూటీఎస్) తెలంగాణ రాష్ట్ర కూకట్ పల్లి మండల శాఖ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా ఎం.వెంకటేశ్వర రావు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సి.విట్టల్, అసోసియేట్ అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా పి రవీంద్ర, మహిళాధ్యక్షులుగా బి.రాధిక, కార్యదర్శిగా ఆర్.వీరేందర్, మహిళా కార్యదర్శిగా ఎస్ లక్ష్మీ ఎన్నికయ్యారు.

చెరువుల్లో ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్ వదిలిన ఎంటామాలజీ సిబ్బంది..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వర్షాకాలం నేపథ్యంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలతో.. కూకట్‌పల్లి సర్కిల్ పరిధి పలు డివిజన్‌ల పరిధిలోని చెరువులలో, దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్, కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ల సూచనలతో సూపర్‌వైజర్ నర్సింహులు ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ సిబ్బంది బుధవారం దోమ ల నివారణలో భాగంగా, మురికి చెరువులలో, కుంటలలో ఎక్కువ రోజులు, నిల్వ ఉన్న పెద్ద పెద్ద గుంతలలో, సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ చెరువు, అలీ తలాబ్ చెరువు, నిజాంపేట కింది కుంట , భీమినికుంట, సమతా నగర్ మెయిన్ రోడ్డు పెద్ద గుంత, ఎల్లమ్మ చెరువులో, పరికి చెరువులో దోమల నివారణ కోసం దోమల గుడ్లు, దోమల పిల్లలు (దోమల లార్వా) వృద్ధి చెందకుం డా, వాటిని నిర్మూలించడానికి ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్ వదిలారు.

కార్మికుల జీవనోపాధిపై మోడీ ప్రభుత్వ దాడులు



- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలోని సంఘటిత, అసంఘటిత కార్మికుల జీవనోపాధి, పని పరిస్థితులపై మోడీ ప్రభుత్వం కనికరం లేని దాడులు చేస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ ఆరోపించారు.బడా కార్పొరేట్ల హద్దులు లేని దోపిడీని సులభతరం చేయడానికి కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు.బుధవారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ లో రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) హైదరాబాద్ జిల్లా సమితి నిర్మాణ మహా సభ సమితి అధ్యక్షులు కొంరెల్లి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఎస్.బాలరాజ్ ముఖ్య అతిథిగా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం నయా ఉదారవాద, పెట్టుబడిదారీ అనుకూల విధానాల కారణంగా నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ప్రజా పంపిణీ వ్యవస్థ బలహీనపడటం ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. అసంఘటిత కార్మికుల ప్రయోజనాలను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణ ద్వారా బీజేపీ ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు బహిర్గతమయ్యాయని, ప్రజల కష్టాలకు కారణమైన మోడీ ప్రభుత్వ తిరోగమన విధానాలను తిప్పికొట్టడానికి ఐక్య పోరాటాలను బలోపేతం చేయాలని సూచించారు.అనంతరం బి.వెంకటేశం మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ముందుగా ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని సెప్టెంబర్ నెలనుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు.సామాజిక భద్రత కోసం రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వెంటనే నిధులను కేటాయించాలని కోరారు. అసంఘటిత కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు కొత్త చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలనికోరారు.ఈ మహా సభలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జంగయ్య, ఎస్.అశోక్, ఎ.బిక్షపతి యాదవ్, ఒమర్ ఖాన్, జి.మల్లేష్, ఎంఏ.జాకీర్, శ్యామ్ నాయక్, ఎండి.సలీమ్, కె.రవి, ఎస్.కె.లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు, యూనిట్ల ఏరివేత..!

- బోగస్ కార్డులు, యూనిట్ల తొలగింపు
- ఇప్పటికే పౌరసరఫరాలశాఖ ఆదేశాలు
- డీలర్ల ద్వారానే ప్రక్రియ చేపట్టే ఛాన్స్..!
- డూప్లికేట్ పూర్తయ్యాక కొత్త కార్డులు..?

నవతెలంగాణ-సిటీబ్యూరో

రేషన్ కార్డుల ఏరివేతతోపాటు యూనిట్లను తొలగించనున్నారు. సదరు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది. బోగస్ యూనిట్లు, కార్డులు తొలగనుండగా, నిర్దిష్ట కార్డులను కొనసాగించనున్నారు. రేషన్ దుకాణం వారీగా సదరు ఏరివేత ప్రారంభం కానుండగా, త్వరలో పౌరసరఫరాల అధికారులు డీలర్లతో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలను వివరించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ వచ్చే అవకాశముండగా, సదరు సమయంలోగా ఏరివేతను పూర్తి చేసి కొత్త కార్డులను జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. యుద్ధ ప్రతిపాదికన చర్యలుంటేనే ఈ ప్రక్రియ సాధ్యమ వనుండగా, తదనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రేషన్ దుకాణం వారీగా ప్రక్రియ

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 619 రేషన్ దుకాణాలు, 5,23,895 మంది కార్డు దారులు, 17,17,758 యూనిట్లు ఉన్నాయి. ఈ కార్డులు, యూనిట్ల ఏరివేతను రేషన్ డీలర్ల పరిధిలో చేపట్టనున్నారు. రేషన్ డీలర్లు ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఈ-పోస్) ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. డీ డూప్లికేట్ ప్రక్రియలో ఎలక్ట్రానిక్ నౌ యువర్ కస్టమర్ (ఈకేవైసీ) చేపట్టనున్నారు. అందుకు ఈ-పాస్ మిషన్‌లోనే ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానించనున్నారు. ప్రస్తుతం రేషన్ బియ్యం తీసుకోవాలంటే వేలిముద్ర వేస్తున్నట్టుగానే, రేషన్ దుకాణానికి వెళ్లి వేలిముద్ర వేయాలి. కార్డులో ఎంత మంది ఉంటే అంతమంది వేలిముద్ర వేయాల్సిందే. ఒకవేళ వేలిముద్ర పడకుంటే ఐరిస్ ద్వారా నిర్ధారించనున్నారు. సదరు ప్రక్రియలో పాల్గొనకుంటే కార్డును రద్దు చేయనున్నారు. కుటుంబ సభ్యులు వేలిముద్ర వేయకుంటే వారి పేరును కార్డు నుంచి తొలగించనున్నట్టు సమాచారం.



రెండేండ్లకోసారి ఏరివేత

ప్రభుత్వం పలుమార్లు బోగస్ కార్డుల ఏరివేత చేపట్టింది. 2018లో రెవెన్యూ, రేషన్ డీలర్లు సంయుక్తంగా ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు. అనంతరం 2020లో రేషన్ కార్డుకు ఆధార్‌కార్డు అనుసంధానం చేయడంతో బోగస్ కార్డులను తొలగించారు. ఇందులో ఉద్యోగులూ ఉండటం విశేషం. సాంకేతిక పరిజ్ఞానం అనర్హులను పట్టిస్తుండగా తాజాగా ఈ-పాస్‌తో వేలిముద్రల ద్వారా నిర్ధారణ చేయనున్నారు.

డీ డూప్లికేట్ తర్వాత కొత్త కార్డులు

ఈ నెలలోనే కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుండగా, అదంతా తప్పుడు ప్రచారమని అధికారులు కొట్టి పారేశారు. కాగా డీ డూప్లికేట్ పూర్తయ్యాకే కొత్త రేషన్ కార్డుల జారీకి ఉంటుందని సమాచారం. పెండ్లయి, వారితో పాటు ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు నూతనంగా జన్మించిన పిల్లలను కార్డులో చేర్చుకనేలా వెసులుబాటు కల్పించే అవకాశం ఉన్నట్టు సమాచారం.

మండలాలు, సర్కిళ్ల వారీగా రేషన్ కార్డులు, యూనిట్ల వివరాలు ఇలా.. (అంత్యోదయ కార్డులతో కలిపి)

క్రసం.	మండలం/సర్కిల్	కార్డులు	యూనిట్లు
1.	మేడ్చల్	21,861	69,798
2.	గండిమైసమ్మ	17,063	54,435
3.	బాచుపల్లి	8,103	25,168
4.	కీసర	18,906	58,424
5.	శామీర్‌పేట	13,380	43,515
6.	ఘట్‌కేసర్	19,301	61,962
7.	మేడిపల్లి	17,704	58,447
8.	కాప్రా	15,017	48,526
9.	మూడుచింతలపల్లి	6,640	21,184
	రూరల్ మొత్తం	1,38,403	4,41,459
10.	బాలానగర్-1	2,04,452	6,90,005
11.	ఉప్పల్-2	1,81,040	5,86,294
	జీహెచ్ఎంసీ మొత్తం	3,85,492	12,76,299
	రూరల్, జీహెచ్ఎంసీ మొత్తం	5,23,895	17,17,758

బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ వరకు..



- రూ.వెయ్యి కోట్లతో ఎన్‌హెచ్-44 జాతీయ రహదారి
- పనుల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ రహదారి ఎన్‌హెచ్-44రోడ్డు విస్తీర్ణంలో భాగంగా బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ వరకు రూ.వెయ్యి కోట్లతో నిర్మించనున్న రోడ్డు విస్తీర్ణణ పనుల్లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సహకరించి, పనులు పూర్తయ్యేలా చూడాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్ తెలిపారు. బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ వరకు నిర్మిస్తున్న 6 లైన్ల రోడ్డు విస్తీర్ణం పనులపై బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తీర్ణంలో ఎదురవుతున్న సమస్యల గురించి ప్రాజెక్టు డైరెక్టరును అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తీర్ణంలో గల ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు నిర్మాణంలో అడ్డుగా ఉన్న పెట్రోల్ బంక్ అనుమతులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారికి సూచించారు. అండర్ పాస్ స్లిప్ రోడ్డు పనులు, విద్యుత్ టవర్స్, డ్రెయిన్లు, పైప్ లైన్స్ పనులకు ఆటంకం కలుగకుండా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. తొందరగా ఇతర స్థలాల్లో అవార్డులు క్లియరెన్స్‌కు చర్యలు తీసుకోవాలనీ, మ్యుటేషన్ చెల్లింపు జరిగిన స్థలాలను అప్పగించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, మల్కాజిగిరి, కీసర ఆర్డీఓలు ఉపేందర్, శ్యాంప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది

- కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజల ఆశీర్వాదంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించగలదని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. జిల్లా అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి , కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌ల సారాధ్యంలో.. బుధవారం ఈ మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డితో చర్చలు జరిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మరింత మైలేజ్ వచ్చే క్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరే వారని.. నాయకత్వంలో శేరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే వారికి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తే భవిష్యత్తులో వారికి రాజకీయ అవకాశాలు వస్తాయని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కృషి చేయాలని కోరారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం లో వివిధ డివిజన్‌లో నుంచి ఇతర పార్టీ నుంచి వచ్చే యువకులు, కాలనీ చెందిన యువత ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన యువత పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు క్రిస్టియన్ మైనార్టీ మేకల మైకల్, దేవ సహాయం రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, లుంగీ రాజు, రాజు ముదిరాజ్, శేషగిరిరావు, కొమ్మ బాబు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు రక్షణ చట్టం కల్పించాలి



- సీఐటీయూ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్..
- దాడిని ఖండిస్తూ సీఐటీయూ సౌత్ జిల్లా ఆధ్వర్యంలో నిరసన..

నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రజలకు వైద్య సేవలను అందించే వైద్య విద్యార్థులకు రక్షణ చట్టం కల్పించాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. కోల్‌కతాలో వైద్యురాలి హత్యను ఖండిస్తూ బుధవారం సంతోష్ నగర్ చౌరస్తా వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి దాడులు మళ్ళీ పునరావతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కిషన్, సత్తార్, నజీర్, కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేని కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానాలు, వినతులు అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులను త్వరలోనే చేపడతామన్నారు.

మౌలిక వసతులను కల్పనను కృషిచేస్తా: ఎమ్మెల్యే..

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బుధవారం బాచుపల్లికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు దాదాపు యాభై మంది ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నెలకొని ఉన్న భూగర్భ డ్రయినేజీ, మంచినీటి సౌకర్యం, ప్రహరీ గోడ నిర్మాణం, కరెంటు సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు మౌలిక వసతులైన భూగర్భ డ్రయినేజీ, మంచినీటి సౌకర్యం, కరెంటు వసతులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు అశోక్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



"యోగా మహా సంగ్రామ్ 2024" లో మెరిసిన కుత్బుల్లాపూర్ చిన్నారులు...

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎస్.ఎస్.డి యోగా స్టూడియో గురువు మల్లేష్, యోగా బ్రదర్స్ పూర్ణ, విజయ్‌లు గతనెల 27, 28 లలో యోగసన ఫెడరేషన్ ఆఫ్ భరత్ ఆధ్వర్యంలో.. నిర్వహించిన యోగా మహా సంగ్రామ్ 2024లో పతకాలు సాధించిన విద్యార్థులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని కలిశారు. ఈ సందర్భంగా యోగా మహా సంగ్రామంలో ఐదు బంగారు పతకాలు, నాలుగు రజత పతకాలు, రెండు సిల్వర్ పతకాలతో సత్తా చాటిన కుత్బుల్లాపూర్‌కు చెందిన యోగ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా తమ శిక్షణతో పిల్లలను యోగాలో నిష్ణాతుడిగా తయారు చేస్తున్న ఎస్.ఎస్.డి. యోగ స్టూడియో కోచ్ విజయ్ కుమార్‌ను "బెస్ట్ కోచ్" గా నిలిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు మానసికంగా దృఢత్వం పొందుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షణ పొందుతున్న పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదిపై దాడి జరగడం దురదృష్టకరం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాది సంతోష్ పై దాడి జరగడం దురదృష్టకరమని అదనపు అడ్వకేట్ జనరల్ అన్నారు. కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాది సంతోష్ పై జరిగిన సంఘటన పై కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. బోరా బండ పోలీసు సిబ్బందిపై హైకోర్టులో దాఖలు చేసిన పిర్యాదుపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సుమోటో డబ్ల్యూపీ నంబర్ 3/24 విచారణ స్వీకరించిన రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ శ్రీనివాస్ రావు కూడిన డివిజన్ బెంచ్ విచారణ సందర్భంలో ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యనిస్తూ.. న్యాయ వ్యవస్థలో న్యాయవాదులు ముఖ్యమైన వ్యక్తులు అని, వారిని అత్యంత గౌరవంగా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ పై ఉందని పునరుద్ఘాటించారు. రిట్ పిటిషన్‌కి కౌంటర్‌తో పాటు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ పై నివేదికను దాఖలు చేయాలని ఎఏజీని చీఫ్ జడ్జి ఆదేశించారు. విచారణ సందర్భంగా అదనపు అడ్వకేట్ జనరల్ ఇది చాలా దురదృష్టకర సంఘటన అని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎ.రవీందర్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ వాదనలు వినిపించారు. ఈ విచారణలో ఫెడరేషన్ ఆఫ్ అడ్వొకేట్స్ ప్రెసిడెంట్ వై. కొండల్ రెడ్డి, కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెద్ద గోవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ తాండ్ర రమేష్, న్యాయవాదులు విచారణకు హాజరయ్యారు.

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు వాల్లకటి రాజకుమార్‌ను కలిసి ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కరుణాకర్, సీనియర్ నాయకులు కంచి బిక్షపతి, వెంకటనర్సయ్య, గిరి, శ్రీరాములు, ఆంజనేయులు తదితరులు నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-బాలానగర్



జలమండలి ఈడీగా బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మయాంక్ మిట్టల్ బాధ్యతలు స్వీకరించారు. నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం వాటర్ బోర్డుకు ఈడీగా బదిలీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం ఆయన ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఎండీ అశోక్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎండీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జలమండలి ఉన్నతాధికారులు, ఉద్యోగులు సైతం నూతన ఈడీకి పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. మయాంక్ మిట్టల్ ఐఏఎస్-2020 బ్యాచ్‌కి చెందిన అధికారి.

యువ మోర్చా సభ్యులుగా సిలివేరు అనిల్ కుమార్



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం యువ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్‌కు చెందిన సిలివేరు అనిల్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులకు, రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ రంగారెడ్డి, అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, జాతీయ నాయకులు పేరాల శేఖర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంపాపేట కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించినందుకు బీజేవైఎం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగట్టనున్నట్లు తెలిపారు. పేదలకు అండగా ఉంటానని అన్నారు.

అభివృద్ధి పథంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్





- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తుందని, గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నట్లు మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్వో వేణుగోపాల్ రెడ్డి ఎజెండా అంశాలను సభలో చదివి వినిపించారు. ఈ సుమారు 47 కోట్ల 63 లక్షల రూపాయలతో, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3కోట్ల 80లక్షల రూపాయలతో 32 డివిజన్లకు వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలను పూర్తి చేయుటకు నిధులను కేటాయించటం జరిగిందని తెలిపారు. ముఖ్యమైన అంశాలను వివిధ డివిజన్ల కార్పొరేటర్లు సభ దృష్టికి తీసుకవచ్చారు. అందుకు స్పందించిన మేయర్ ముఖ్యమైన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎజెండా అంశాలను ఈ సమావేశంలో కౌన్సిల్ ఆమోదించారు. రానున్న గణేశ్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్లు కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయటం జరిగిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించి..త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వర్షా కాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, డాక్టర్లు చెప్పిన సలహాలను, సూచనలను పాటించాలన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం వలననే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ జి.రఘు, ఫ్లోర్ లీడర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, సూర్లగంటి అర్జున్, తోట శ్రీధర్ రెడ్డి, వివిధ పార్టీల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, డీఈఈలు యాదయ్య, జ్యోతి, ఏఈఈలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలకు భారీ బందోబస్తు



- నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- సీపీ సుధీర్ బాబు
- గణేష్ ఉత్సవాల బందోబస్తుపై అధికారులతో రాచకొండ సీపీ సమన్వయ సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

గణేశ్ ఉత్సవాలకు భారీ బందోబస్తు, నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు ఇతర అధికారులతో సీపీ నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్‌లో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీసు అధికారులకు కమిషనర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, అధికారులు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్యశాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు.

నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సీపీ సూచించారు. ఇన్ స్పెక్టర్లు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కాల్స్‌కు సత్వరమే స్పందించాలని, సీసీ టీవీలను విస్తృతంగా వినియోగించాలని, విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. మండపాల్లో డిజె ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వాహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. గణేష్ మండపంలో రోజంతా కనీసం ఇద్దరు వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని, భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల్లో మంచి నాణ్యతగల వైర్లను ఉపయోగించేలా చొరవ తీసుకోవాలని, గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.

ప్రతి గణేష్ మండపం దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ ఉన్నతాధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలు ఉంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. ప్రజలు గణేశ్ ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దన్నారు. సోషల్ మీడియా తప్పుడు పోస్టులపై నిఘా ఉంచామని, తప్పుడు వదంతులు వ్యాప్తిచేసే వారిమీద చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇక గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమ్మర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.

నిమజ్జనం సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయంతో ముందుగానే చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను నిర్మించాలని, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఎస్బి డీసీపీ కరుణాకర్, క్రైం డీసీపీ అరవింద్ బాబు, ఎస్ఓటీ డీసీపీలు రమణ రెడ్డి, మురళీధర్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

చంపాపేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్



నవతెలంగాణ-చంపాపేట్

చంపాపేట్ డివిజన్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ వంగ మధు సూదన్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో యాదగిరి నగర్ కాలనీలో రూ.30 లక్షల జీహెచ్ఎంసీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం జీహెచ్ఎంసీ అధికారులు కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యాదగిరి నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ మాన్ హెూల్ ధ్వంసం అవ్వడంతో స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. మాన్‌హెూల్ పరిశీలించి..వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత జలమండలి అధికారులకు సూచించారు. సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. త్వరగా రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, ఇంజనీరింగ్ డీఈఈ రఫీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, జల మండలి మేనేజర్ రమ్య భారతి, యాదగిరి నగర్ కాలనీ సభ్యులు కృష్ణారెడ్డి, కృష్ణ, బక్కప్ప, రమేష్, కిషన్, బీజేపీ సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, సుమిత్, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలి

- కార్పొరేటర్ మహమ్మద్ షఫీఉద్దీన్



నవతెలంగాణ - మలక్‌పేట్

ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని కార్పొరేటర్ మహమ్మద్ షఫీ ఉద్దీన్ షఫీ అన్నారు. మలక్‌పేట్‌లో రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పై ఓల్డ్ మలక్‌పేట్ కార్పొరేటర్ మహమ్మద్ షఫీఉద్దీన్ షఫీ, ట్రాఫిక్ ఎస్ఐ అశోక్ కుమార్ కలిసి మాలక్‌పేట్ రైల్వే స్టేషన్ బ్రిడ్జి, నల్గొండ చౌరస్తా, యశోద హాస్పిటల్, అక్బర్ ప్లాజా ప్రాంతాలల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడ సమస్య ఉందో ఆ ప్రాంతాలను చూసి నిర్ణయాలు తీసుకున్నారు. రహదార్ల వేమ్మటి నిలుపుదల చేయకుండా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. ముఖ్యంగా వర్షాలు పడినప్పుడు మురుగు నీరు రహదారులపై నిలవకుండా చూడాలని కార్పొరేటర్ మహమ్మద్ షఫీ ఉద్దీన్ షఫీ అధికారులకు సూచించారు. మురుగు పారుతున్న ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లాలని కోరారు.

మురుగుతో అవస్థలు...



నవతెలంగాణ - మలక్ పేట్

భారీ వర్షాలు కురిస్తే పట్టణాన్ని మురుగు నీరుతో ముంచెత్తుతుంది. మురుగు నీరు ఐతే రహదారులపై కిలో మీటర్ల పొడవున పారుతుంది. పారిశుధ్య కార్మికులు చేసే పనుల పట్ల అధికారుల పర్యవేక్షణ లోపించటమే సమస్యకు కారణమవుతుంది. మురుగు పూడిక తీయటం సక్రమంగా లేకపోవటంతో సమస్య తలెత్తుతుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని సిటీ బస్టాండ్ దగ్గర మురుగు నీరు





రహదారులపైకి రావటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. దుర్వాసన వెదజల్లటంతో బస్సుల కోసం వేచి ఉండలేక పోతున్నామని వాపోతున్నారు. ప్రస్తుత సీజన్‌లో డెంగ్యూ జ్వరాలు అధికంగా ఉండటంతో పరిశుద్యాన్ని మెరుగు పర్చాల్సిన ఆవశ్యకత ఉంది. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి మురుగు రహదారులపైకి రాకుండా చూడాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

ఫ్రూట్ మార్కెట్
నిర్మాణం పూర్తి చేయాలని వినతి



నవతెలంగాణ -అబ్దుల్లాపూర్‌మెట్

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కోహెడ గ్రామ రెవెన్యూ పరిధిలో గతంలో ప్రారంభించిన ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రగతి ఫ్రూట్స్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిన్నం వెంకటేశ్వర్లు గుప్తా కోరారు. ఈ మేరకు బుధవారం ప్రధాన కార్యదర్శి తండు నరసింహా గౌడ్, ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్ గౌడ్, ట్రెజరర్ అనిల్ కుమార్, కమిటీ సభ్యులు మహమ్మద్ తాజ్, మహేష్, బాబులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు అబ్దుల్లా పూర్ మెట్ మండలం కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ.. గతంలో కోహెడ గ్రామంలో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగింది కానీ..నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కోహెడలో మార్కెట్ పూర్తి స్థాయిగా ప్రజలకు అందుబాటులోకి వస్తే అందరికీ మేలు చేకూరుతుందన్నారు. వందలాది ఎకరాలల్లో నిర్మితమయ్యే మార్కెట్‌లో వేలాది మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. విశాలమైన ప్రాంతంలో నిర్మించే ఫ్రూట్ మార్కెట్ ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాల వసతులు కల్పించే అవకాశం ఉంటుందని తఆశాభావం వ్యక్తం చేశారు. వర్తకవ్యాపారుల సంక్షేమ అభివృద్ధి, వారి సమస్యల దృష్ట్యా సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి కృషి చెస్తానని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

డీటీడీఓ అధికారికి వినతి



నవతెలంగాణ - చంపాపేట్

ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతున్న గిరిజన విద్యార్థుల స్కాలర్షిప్ గత 3 సంవత్సరాల నుండి విడుదల చేయలేదని, వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎంబీబీస్ విద్యార్థులు బుధవారం (డీటీడీఓ) జిల్లా ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటాజీని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల విద్యార్థులు కళాశాల ఫీజులు కట్టలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై హైదరాబాద్ జిల్లా ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటాజీ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించి.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారని చెప్పారు. వినతి అందజేసిన వారిలో ఎంబీబీఎస్ విద్యార్థులు బాణావత్ తిరుపతి, ఆంగోత్ మధుకర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గిరిధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

జలమండలి జీఎం శ్యామ్ నాయక్ చౌహాన్



నవతెలంగాణ- చంపాపేట్

సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని జలమండలి జీఎం శ్యామ్ నాయక్ చౌహాన్ అన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ పరిధిలో స్థానిక నాయకులు, సిబ్బందితో కలిసి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా క్రిస్టల్ బార్ వద్ద వర్షపు నీరు ఏరులై పారిందన్నారు. వరద తగ్గిన తర్వాత వీధులన్నీ మురుగుతో బురదమయంగా మారిందన్నారు. ఇసుక మేటలతో పాటు దుర్వాసన వెదజల్లుతుందని, ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. డ్రైనేజీని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. కాలనీలలో ఎలాంటి మురుగు సమస్య లేకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రజలందరూ వర్షాకాలం దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 31వ డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కాలనీల్లో నివాసం ఉండే ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, కాలనీ అధ్యక్షుడు కొండ శ్రావణ్ కుమార్ యాదవ్, నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ పెద్ద చెరువు కొలనులో పరిసర, వివిధ ప్రాంతాల నుండి వచ్చే వినాయకుల నిమజ్జనానికి సంబంధించిన సౌకర్యాల ఏర్పాట్లను పోలీస్ శాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి బుధవారం కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పెద్ద చెరువు కొలనులోకి నిమజ్జనానికి సాఫీగా వచ్చేం దుకు పలు కనెక్టింగ్ రోడ్లను వెడల్పు, మరమ్మ త్తులు చేయాలని అధికారులకు సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను ట్రిమ్మి ంగ్ చేయాలని, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ వైర్ల పట్ల పలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని కావాల్సిన వినాయక నిమజ్జనం ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, వనస్థలిపురం ఇన్స్ పెక్టర్ అశోక్ రెడ్డి, ఎస్ఐ ప్రభాకర్, జీహెచ్ఎంసీ ఇంజనీర్ డీఈ దామోదర్, సీతారాం, టౌన్ ప్లానింగ్ శాఖ మన్సూర్, మహేందర్, శానిటేషన్ శాఖ ఎస్ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసరావు, కాలనీవాసులు ధర్మారావు, మురళీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నివారణ సాధ్యం

- ఎంటమాలజీ ఎస్ఈ రజిని



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రజల భాగస్వామ్యం ఉంటేనే దోమల నివారణ సాధ్యం అవుతుందని ఎంటమాలజీ ఎస్ఈ రజిని అన్నారు. బుధవారం మన్సూరాబాద్‌లోని సాయి సప్తగిరి కాలనీలో ఓపెన్ ఏరియాలో హాస్పిటల్స్‌లో ఉపయోగించే బెడ్స్‌ను తయారు చేసే పరికరాలు ఉండడం వలన అందులో వర్షపు నీరు నిలిచిపోవడంతో దోమలు తయారు అవుతున్నాయని కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనాస్థలానికి చేరుకొని అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ వర్షాకాలంలో వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందకుండా వుండాలంటే నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఏఈ రవీందర్, జనార్ధన్, ప్రసాద్ పాల్గొన్నారు.



కాప్రా జీహెచ్ఎంసీ పరిధిలోని చెత్త డంపింగ్ నిలిపేయడంతో ఇబ్బందులు పడుతున్నామని చెత్త సేకరించే కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్స రాలుగా ఇక్కడ చెత్త డంపింగ్ చేస్తున్నామని, ఇప్పుడు ఇక్కడ డంపింగ్ చేయవద్దని చెప్పడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కరోనా సమయంలో ఎన్నో సేవలు చేశామని తెలిపారు. నాలుగు రోజుల నుండి ఇంటి యజమానులు చెత్త తీసుకువెళ్లాలని ఫోన్లో మీద ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు కొంతమంది బడ బాబులు వెనుక ఉంటూ చెత్తను వేయకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు ప్రజప్రతినిధులు తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. **నవతెలంగాణ, కాప్రా**

బీ.ఏస్.రాములు అమృతోత్సవాలలో తెలంగాణ సాహిత్యంపై సదస్సు

నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ తాత్వికవేత్త, తెలంగాణ బీసీ కమిషన్ తొలి చైర్మెన్ రచయిత బి. ఎస్. రాములు 75 ఏండ్ల అమృతోత్సవ వేడుకలు ఈనెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు రవీంద్రభారతిలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాతికేండ్ల తెలంగాణ సాహిత్యంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ అధ్యక్షులు బి. నర్సింగరావు, కన్వీనర్లు డాక్టర్ సదాశివ్ కర్రె, కవయిత్రి జ్వలిత బుధవారం ఒక ప్రకటనలో వివరాలు తెలిపారు. 25 ఏళ్ల తెలంగాణ కథ, కవిత, నవల, బహుజన సాహిత్యం, బాల సాహిత్యం, మహిళా సాహిత్యం, తెలంగాణ పాట పై ప్రముఖ రచయిత్రులు, కవులు, అధ్యాపకులు పత్ర సమర్పణ చేయనున్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి ప్రత్యేకంగా బి. ఎస్. రాములు రచనలపై ప్రముఖుల విశ్లేషణ ఉంటుందని, తెలంగాణ లోని అన్ని జిల్లాల నుంచి సాహితీవేత్తలు, గేయ రచయితలు పాల్గొంటున్నట్లు బి. నర్సింగరావు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రచయితలు రచించిన 20 పైగా గ్రంథాలు విడుదల చేయనున్నారు. వరకాలకు చెందిన వేదం ఆర్ట్స్ వసుమతి కళాకారులు తేజోమూర్తులు దృశ్య నాటిక ప్రదర్శిస్తారని, సాహితీప్రియులు పాల్గొనాలని నిర్వాహకులు ఆహ్వానిస్తున్నారు.

'కంటోన్మెంట్' నివాస గృహాల బోర్‌వెల్స్‌కు
నీటి మీటర్ల ఏర్పాటు ప్రతిపాదన రద్దు



- స్వాగతించిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-సిటీబ్యూరో

కంటోన్మెంట్ బోర్డ్‌లో నివాస గృహాల బోర్‌వెల్స్‌కు నీటిమీటర్ల ఏర్పాటు ప్రతిపాదన రద్దు చేయడం పట్ల సీపీఐ(ఎం) హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాలో నివాస గృహాల బోర్ వెల్స్‌కు డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను రద్దు చేస్తూ.. కేంద్ర రక్షణ శాఖ ఈనెల 12న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని చెప్పారు. బోర్ వెల్ నీటికి మీటర్లు ఏర్పాటు ప్రతిపాదనను పబ్లిక్ నోటీస్ ద్వారా గత ఏడాది కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు తెలియజేశారని, అక్కడి ప్రజానీకం దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. సీపీఐ(ఎం) నగర కమిటీ నీటి మీటర్ల ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ.. ప్రజల నుంచి సంతకాలు సేకరించిందని, బోర్డు ముందు పెద్దఎత్తున నిరసన తెలిపిందన్నారు. బోర్ వెల్స్‌కు నీటి మీటర్ల ఏర్పాటు చేయడం, వాడుకున్న నీటికి లెక్కలు కట్టి చార్జి వసూలు చేయడం, భారీగా పెనాల్టీలు వేయడం ప్రజలకు చాలా భారంగా మారుతున్నందున ఈ ప్రతిపాదన రద్దు చేయాలని సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేసిందని ఆయన గుర్తుచేశారు. ప్రజల నిరసనను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం, రక్షణ శాఖ అధికారులు నీటి మీటర్లు ఏర్పాటు నుంచి నివాస గృహాలకు మినహాయింపు ఇస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఐ(ఎం) నగర కమిటీ స్వాగతిస్తుందని శ్రీనివాస్ తెలిపారు.

క్విక్ వైటల్స్ యాప్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ లెర్నింగ్ ప్రపంచం ఇప్పుడు ఆరోగ్య సంరక్షణలో పురోగతిని సాధిస్తోంది. స్మార్ట్‌ఫోన్ లేదా టాబ్లెట్ ద్వారా కీలకమైన హెల్త్ డేటాను పర్యవేక్షిస్తూ, తనిఖీ చేయడానికి, సమగ్ర సమాచారాన్ని అందించడానిక బీసాన్ ఫ్యారాసుటికల్స్ ఆధ్వర్యంలో ప్రపంచంలోని మొట్టమొదటి ఏ1-ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ యాప్ 'క్విక్ వైటల్స్'ను ప్రారంభించింది. మాదాపూర్‌లోని హెటల్ అవసా వేదికగా బుధవారం బీసాన్ ఫార్మాస్యూటికల్స్ వ్యవస్థాపకులు, ఎండీ హరీష్ బిసామ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ఎండీ మాట్లాడుతూ 'కాంతిని ఉపయోగించి ఆరోగ్యాన్ని తనిఖీ చేసే పద్ధతిగా పీపీజీ ప్రధానమైనది. కాంతి శోషణ మార్పులను విశ్లేషించడం ద్వారా, యాప్ కీలకమైన ఆరోగ్య సూచికలను కొలుస్తుంది. భారత్‌తోపాటు ఎల్ సాల్వడార్, మిచిగాన్, వియత్నాంతో సహా విదేశాల్లోని వివిధ హాస్పిటల్స్, జాతీయ ప్రయోగశాలల్లో పరీక్షలు నిర్వహించాం' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ చిన్నారెడ్డి, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ సుధ, డ్రగ్ కంట్రోల్ అథారిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు, డాక్టర్ పూర్ణిమ, ఇన్నోవేటర్-ప్రొడక్ట్ స్పెషలిస్ట్ డేనియల్ గోల్డ్‌మన్, కాటలిస్ట్ వ్యవస్థాపకులు ఆండ్రూ షోస్టాక్, డాక్టర్ ఉషతో పాటు టెక్ ఔత్సాహికులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

అభ్యుదయ భావ స్రవంతి నగ్నముని సాహిత్యం



నవతెలంగాణ-కల్చరల్

అభ్యుదయ భావ స్రవంతి నగ్నముని సాహిత్యం అని ప్రముఖులు ప్రశంసించారు. రవీంద్ర భారతి సమావేశ మందిరంలో కేంద్ర సాహిత్య అకాడమీ నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రముఖ కవి రచయిత నగ్నముని తో కవి సంధి పేరిట ముఖా ముఖీ కార్యక్రమం జరిగింది. నగ్నముని తన సాహిత్య ప్రస్థానంలో దిగంబర కవులులో ఒకరుగా రచనలు, అనంతర సాహిత్యంను సోదాహరణంగా వివరించారు. కేంద్ర సాహిత్య అకాడెమీ తెలుగు విభాగం కన్వీనర్ మణాళిని మాట్లాడుతూ నగ్నముని సాహిత్యం నాలుగు దశాబ్దాలు పైగా యువతను చైతన్య పరచిందని వివరించారు. కవులు నందిని సిద్ధారెడ్డి, దెంచనాల శ్రీనివాస్, డాక్టర్ నాలేశ్వరం, శంకరం, తదితరులు నగ్నముని కవితా వైశిష్టి గురించి మాట్లాడారు. సలహా మండలి సభ్యులు డాక్టర్ రఘు వందన సమర్పణ చేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



నవతెలంగాణ-అల్వాల్

విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న మధ్యాహ్న భోజనం తినడానికి కౌకూర్‌లోని విల్లాస్ప్రింగ్‌లో నివసించే శ్రీరామ్ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్, శ్రీహరి రిటైర్డ్ ఎమ్మార్వో అల్వాల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో 300 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. తన 75వ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. తన జన్మదిన సందర్భంగా ఇలాంటి గొప్ప కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని, విద్యార్థులకు ప్లేట్స్ ఇవ్వడం వల్ల ఎన్నో రోజులుగా ఉన్న ఇబ్బంది తొలగిందని తెలియజేశారు. ఈ ప్లేట్స్ పాఠశాలలో పెట్టి ప్రతిరోజు వాళ్ళు శుభ్రపరచుకొని వాడుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్లేట్లు పంపిణీ చేసినందుకు ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, కృతజ్ఞతలు తెలిపారు.

గాన సభకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉండాలి



నవతెలంగాణ-కల్చరల్

త్యాగరాయ గాన సభ కు రాష్ట్ర ప్రభుత్వ కూడా సహకారం ఉండాలని అది త్వరలో జరగాలని సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నత అధికారి డాక్టర్ కె వి రమణ ఆకాంక్ష వ్యక్తం చేశారు. శ్రీ త్యాగరాయ గానసభ లో కళా సంగీత నాట్య వేదిక ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ పాల్గొని నూతన ఆడిటోరియం ను ప్రారంభించి మాట్లాడారు. పుట్టిన రోజును వేరే విందు వినోదాలతో జరుపు కోకుండ కళా కారుల కోసం నూతన వేదికను కానుకగా అందించిన అధ్యక్షుడు జనార్ధన మూర్తి సంస్కారం అదరణీయం అన్నారు. మంచి పనికి విమర్శలు ఇబ్బందులు ఎదురవుతాయని వాటిని అధిగమించి అనుకున్న లక్ష్యం సాధించటమే కార్యసాధకుని పని అనీ, అలాంటి సాధకుడు జనార్ధన మూర్తి అని అభినందించారు. స్వాగతం పలికిన గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ.. గాన సభలో గతంలో ఆరు ఆడిటోరియంలు ఉన్నాయని నూతనంగా సంగీత నాట్య వేణు వాదన లో శిక్షణ పొందే విద్యార్థులు కొరకు ఆడిటోరియం ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఏడు ఆడిటోరియంలు 365 ఉచితంగా శాస్త్రీయ సంగీత నత్య నాటక సాహిత్య కార్యక్రమాలకు ఇవ్వటం జరుగుతుందని వివరించారు. గాన సభ అభివృద్ధిని కొందరు వ్యతిరేకంగా ప్రచారం చేయటం విచారకరమనీ, ఉచితంగా వివాహ కార్యక్రమాలకు కూడా ఇస్తున్నామని గాన సభను సామాజిక సేవా దృష్టితో నిర్వహిస్తూ కూడా విమర్శలు ఎదుర్కొవాల్సి వస్తోందని అవేదన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ శంకర నారాయణ మాట్లాడుతూ పాత పడితే పనికి రాకుండా పోయినట్లు కాదు అని మెరుగులు దిద్ది గాన సభను నిత్య నూతనంగా రూపొందిస్తున్నారనీ, తిరుమలకు ఏడు కొండలు వున్నట్లే గాన సభకు ఏడు హాల్స్ అని అభివర్ణించారు. వేదిక పై అధ్యాత్మిక వేత్త పురాణ పండ శ్రీనివాస్, గాన సభ సభ్యులు చక్రపాణి, ప్రసాద్, గుండవరపు గీతా దేవి పాల్గొన్నారు.

ఇసుక లారీ యజమానుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణ రాష్ట్రంలోని ఇసుక లారీ యజమానులు సంఘం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం సంఘ నాయకులు సుర్వి యాదయ్య గౌడ్, రాజేందర్ రెడ్డి, సలీమ్, జగదీష్ యాదవ్, దామోదర్ గౌడ్,నర్రి వెంకన్న మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ మైనింగ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేంద్ర మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ క్వారీలలో అక్రమంగా కాంట్రాక్టర్స్ వసూలు చేస్తున్న రూ.5500 వెంటనే నిషేదించాలి. పలు క్వారీల లో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి, యదేచ్ఛగా కొనసాగుతున్న జీరో ఇసుక దందా ను అరికట్టాలని కోరారు.

ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తప్పదా..!



నవతెలంగాణ-సిటీబ్యూరో

చెరువుల సమీపంలో వెలసిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తున్నది. అక్రమ కట్టడాలను గుర్తించి వెంటనే కూల్చివేస్తోంది. తాజాగా కొందరు సెలబ్రిటీలు అక్రమంగా నిర్మించిన కట్టడాల మీద కూడా హైడ్రా దృష్టిసారించినట్టు తెలుస్తోంది. అందులో సినీ నటుడు అక్కినేని నాగార్జుకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ కన్వెన్షన్ సెంటర్ మీద ఎప్పట్నుంచో వివాదాలున్నాయి. తమ్మిడి చెరువులో 3 ఎకరాల 30 గుంటలను ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారని హైడ్రాకు ఎప్పటినుంచో ఫిర్యాదులు వస్తున్నాయి.

ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌కు జనం కోసం అనే సంస్థ ఫిర్యాదు చేసింది. గతంలోనే దీనిపై చర్యలకు ఉపక్రమించారని.. కానీ మధ్యలో ఆపేశారని.. ఇప్పుడు దీని మీద దృష్టిసారించాలంటూ ఇది అక్రమ కట్టడం అనడానికి రుజువులు కూడా చూపిస్తోంది సదరు సంస్థ. మరి హైడ్రా ఈ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చేవేస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

మేడ్చల్‌లో దంచికొట్టిన వర్షం.. రోడ్లపైకి వచ్చిన వరద నీరు





గిర్మాపూర్ వెళ్లే దారిలో రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద ప్రమాదకరంగా భారీ భవనం

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి వర్షం దంచి కొట్టడంతో వర్షపు నీరు డ్రైనేజ్ మ్యాన్ హెూల్ నుండి బయటకు వచ్చి రోడ్ల మీదుగా ప్రవహించింది. జాతీయ రహదారి 44 నుండి రాఘవేంద్ర నగర్ కాలనీ దిగువ ప్రాంతానికి వర్షపు నీరు వరద ప్రవాహంల వచ్చింది.దీంతో స్థానిక ఉన్న అపార్ట్మెంట్లు,కాలనీలోని ఇండ్లకు వర్షాపు నీరు చేరుతుండడంతో 16వ వార్డు కౌన్సిలర్ భర్త ఉమానాగరాజ్ స్థానిక ప్రజలతో కలిసి మ్యాన్ హెూల్స్ ను ఓపెన్ చేసి వాటిగుండా వర్షం నీరు పోయే విధంగా తగిన చర్యలు తీసుకున్నారు.మేడ్చల్ నుండి గిర్మాపూర్ వెళ్లే దారిలో నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జిలోకి వర్షపు నీరు వచ్చి చేరింది.బ్రిడ్జి పనులు చేస్తున్న జేసీబీ నీటిలో మునిగిపోయింది. ప్రక్కనే ఉన్న రెండంతస్తుల భారీ భవనం చుట్టుపక్కల వర్షపు నీరు వచ్చి మట్టి కొట్టుక పోవడంతో కుంగి కూలిపోయే స్థితిలో ప్రమాదకరంగా ఉంది. బుధవారం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఈ భవనాన్ని పరిశీలించారు. అందులో కిరాణా షాప్ నిర్వహిస్తు న్న ఓ వ్యక్తి తన సామాగ్రిని ఆ భవనం నుండి మరో ప్రాంతానికి తరలించారు.మేడ్చల్ నుండి గౌడవెల్లికి వెళ్లే దారిలో ఉన్న చెరువు వర్షానికి ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చేసేదేమీ లేక వాహనదారులు సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ పై నుండి ప్రమాదకరంగా వెళ్లాల్సి వచ్చింది.గత రెండు రోజులుగా దంచి కొట్టిన వానలకు మేడ్చల్ పెద్ద చెరువుకు భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో అలుగు పోస్తుంది.

నవతెలంగాణ

హైదరాబాద్

గురువారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

బీజేపీ ఫ్లెక్సీ కూలి మహిళకు, మరికొందరికి గాయాలు

- **పానీపూరి బండి ధ్వంసం**



నవతెలంగాణ-బేగంపేట్

బీజేపీ నేతలు అగ్ర నేతల రాకను స్వాగతిస్తూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ కూలిపోయి ఓ మహిళతోపాటు మరికొందరికి గాయాలయ్యాయి. అలాగే ఓ మహిళకు చెందిన పానీ పూరి బండి ధ్వంసమైన సంఘటన బుధవారం సాయంత్రం బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. క్లాసిక్ గార్డెన్‌లో బీజేపీ సభ్యత నమోదు కార్యక్రమానికి వస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎం పి లు డాక్టర్ లక్ష్మణ్ ఈటెల రాజేందర్ తదితర నేతలకు స్వాగతం పలుకుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ జె. రామకృష్ణ పేరుతో బాలం రాయి కమాన్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అయితే అది కూలిపోయి అక్కడ పానీపూరి బండి నిర్వాహకురాలు జయసుధ తో పాటు మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనలో పానీపూరి బండి ధ్వంసం అయింది. అయితే స్థానిక బీజేపీ నేతలు గాయపడిన వారికి చికిత్స చేయించి జయసుధకు కొత్త బండి ఇప్పిస్తామని చెప్పినట్టు తెలిసింది. ఈ ఘటనపై బేగంపేట పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

తహసీల్దారు, సీనియర్ అసిస్టెంట్ వేధిస్తున్నారు : అటెండర్

- **ఉద్యోగం చేయలేని పరిస్థితిలో వాళ్ళ పేర్లు రాసి విషం తాగి ఆత్మహత్య చేసుకోడం ఒక్కటే శరణ్యం : అటెండర్ కన్నీటి ఆవేదన**



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలం తహశీల్దార్ సీనియర్ అసిస్టెంట్ తన ఆరోగ్య పరిస్థితిని చూసి కూడా ఉద్యోగ వేధింపులకు పాల్పడటంతో ఉద్యోగం చేయలేని పరిస్థితిలో వాళ్ళ పేర్లు రాసి విషం తాగి ఆత్మహత్య చేసుకోడం ఒక్కటే శరణ్యమని, తన బాధను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ పట్టించుకుని న్యాయం చేయాలని, తక్షణమే తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని బాలానగర్ మండలంలో అటెండర్ ఉద్యోగం చేస్తున్న అనిల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. బుధవారం సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక గంజాయి కేసులో పంచనామా నిర్వహించేందుకు నడవలేని స్థితిలో వీల్ స్టిక్స్‌తో వచ్చిన అనిల్‌ను చూసిన మీడియా ప్రతినిధులు అతన్ని ప్రశ్నించారు. అంత కష్టంగా మీరు విధులకు ఎందుకు వచ్చారని అడగడంతో అనిల్ తన ఆవేదనను వెళ్లగక్కారు. విషయం మరింత లోతుకు వెళితే అనేక సంవత్సరాలుగా పర్మనెంట్ ఆటెండర్ ఉద్యోగం చేస్తున్న తనకు ప్రమాదం జరిగి కాలుకు తీవ్రగాయమై నడవలేని స్థితిలో ఉన్నానని తెలిపాడు. అయినా కూడా ఉద్యోగానికి వెళుతున్నానని చెప్పాడు. అటెండర్ అంటే కార్యాలయంలో ఫైల్స్ ఇవ్వడం అధికారికి టీ ఇవ్వడం వంటి పనులు చేస్తానని, ఇంకా అత్యవసరం అయితే ఉన్నతాధికారితో అధికారిక కార్యక్రమాలకు వెళతామని చెప్పారు. ఇవేవీ కాకుండా ప్రస్తుతం తహశీల్దార్ గా ఉన్న వై.శ్రీనివాసులు సుమారు ఆరు నెలలుగా తనను తీవ్రంగా వేధిస్తున్నాడని, సంబంధం లేని పనులను తనకు చెబుతూ కక్ష సాధింపుకు దిగుతున్నాడని, చెప్పాడు. తనకు వాహనం నడపడం రాదని, వాహనం కూడా లేదని అటువంటి తనకు లైంగికదాడి కేసులు, ఉరేసుకున్న కేసులు విషయంలో పంచనామా కోసం పంపుతున్నాడని చెప్పాడు. అసలు తనను తహశీల్దార్ రూంలోకి రానివ్వకుండా ఒక అంటరాని వాడిగా చిదరించుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. కాలుకు తీవ్ర గాయమైన విషయం చూసి, తెలిసినా కూడా నన్ను బయటకు పంపుతాడని చెప్పారు. తనతో పాటు అన్నీ మంచిగా ఉండి, వాహనాలు ఉన్న వారికి బయటకు ఎందుకు పంపాడని ప్రశ్నించాడు. తనను హీనంగా చూస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తూ కంట నీరు పెట్టుకున్నాడు. తహశీల్దార్‌ను అడిగి తన కుమారుడిని ఆయన స్థానంలో పనికి ఏర్పాటు చేసుకుంటే వారం రోజులు పనిచేయించుకుని అవస రం లేదని, మీ తండ్రిని రమ్మని చెప్పాడని అన్నాడు. తనకు కాలు బాగా లేని పరిస్థితిలో కూడా తనను సనత్ నగర్, బాలా నగర్ పోలీసు స్టేషన్ లకు పంపుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఉద్యోగం చేయలేని పరిస్థితిలో రోజుకు రూ.500 ఆటో ఖర్చు అవుతుందని అన్నారు. బుధవారం తహశీల్దారు వేధింపులు ఎక్కువ అవడంతో తాను ఇక ఏమీ చేసేది లేక వాళ్ళ వారి పేర్లు పేపర్ పై రాసి విషం తీసుకుని ఆత్మహత్య చేసుకోవడం ఒక్కటే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశాడు. తనను వేధిస్తున్న తహశీల్దారు పై తక్షణమే చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మేడ్చల్ కలెక్టర్ కు మీడియా కోరాడు.

నూతన పైప్ లైన్ ఏర్పాటుతో సివరేజీ సమస్య తీరిపోతుంది



- **గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్**

నవతెలంగాణ - ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్ వాల్మీకి నగర్ హరిత అపార్ట్మెంట్ వద్ద నూతన పైప్ లైన్ ఏర్పాటుతో త్వరలో సివరేజీ సమస్య తీరిపోతుందని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. బుధవారం గాంధీ నగర్‌లో ఎన్నో ఏండ్లుగా ఇక్కడి స్థానిక ప్రజలు తరచూ డ్రయినేజీ ఓవర్ ఫ్లోతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు అభ్యుదయ హై స్కూల్ నుండి కపా రావు లేన్ మీదుగా గౌతమి స్కూల్ వైపునకు ఏర్పాటు కానున్న నూతన సివరేజీ పైప్ లైన్ తో పాటు సబ్ లోక్ హాస్పిటల్ లెన్,వాల్మీకి నగర్ బస్తీ హరిత అపార్ట్మెంట్స్ వద్ద పర్యటించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రాంతాలలో సివరేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. సమస్య పరిష్కారానికి రూ.80 లక్షల నిధులతో నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయనున్నామని, తెలిపారు.సమస్యపై ప్రత్యేక దష్టి వహించి జలమండలి ఉన్నతాధికారులతో సమీక్షించి నిధులు మంజూరు చేయించామని, ఒక వారం రోజుల్లో కేంద్ర మంత్రి .జి కిషన్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పనులకు ప్రారంభోత్సవం నిర్వహించనున్నామన్నారు. కార్పొరేటర్ కు స్థానికులు కతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీకాంత్,పి.నర్సింగ్ రావు,సురేష్,సాయి కుమార్,ఆనంద్ రావు మరియు స్థానికులు గౌతమి స్కూల్ ప్రిన్సిపాల్ గోపాల కృష్ణ,జగదీష్, పెంటయ్య,నరేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత..

- **బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు..**



నవతెలంగాణ - ధూల్ పేట్

రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు అన్నారు. బేగంపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారి సిబ్బంధి అద్వర్యంలో సి.టి.సి. గోషామహల్ పోలీస్ ట్రైనీ విద్యార్థులకు, వారి సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతని అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారన్నారు. సిగ్నల్ జంపింగ్ అతి ప్రమాదకరమని, ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ.5వేల వరకు జరిమానా, మూడు నెలల జైలు శిక్షను విధిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదే విదంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయరాదని, వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరమే అన్నారు. అనంతరం హీరో మోటార్ కంపెనీ వారు శ్రవణ్ కుమార్ ట్రైనింగ్ పోలీస్ విద్యార్థులకు హెల్మెట్ లు బహుకరించారు. ఈ శిక్షణ అవగాహన కార్యక్రమములో సుమారు 315 మంది పోలీస్ ట్రైనీ విద్యార్థులు, ఏసీపీ విక్రమ దేవ్, ఆర్.ఐ నరసింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

9 మిలియన్ అమెరికన్ డాలర్ల సేకరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

వినూత్నమైన స్థిరమైన లగేజ్ బ్రాండ్ అయిన అప్పర్‌కేస్, గ్లోబల్ వెంచర్ క్యాపిటల్ సంస్థ యాక్సిల్ నేతత్వంలో సిరీస్ బీ రౌండ్‌లో 9 మిలియన్ అమెరికన్ డాలర్లను సేకరించింది. భారతదేశం అంతటా తన కస్టమర్ బేస్‌ను పెంచుకునే లక్ష్యంతో ఈ నిధులు వ్యాపార విస్తరణకు తోడ్పడతాయి. 'మేం స్థిరమైన ట్రావెల్ గేర్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు చేస్తున్నప్పుడు యాక్సిల్ మాతో చేరడం సంతోషం. వారి పెట్టుబడి మా పర్యావరణ అనుకూల విధానంపై నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ భాగస్వామ్యం మా ప్రత్యేకమైన రిటైల్ ఛానెల్‌లను విస్తరించడం ద్వారా మా బ్రాండ్, పంపిణీ నిర్మాణంలో సహాయపడుతుంది' అని అప్పర్‌కేస్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్ ఘోష్ అన్నారు.

'దర్ద్ హమ్ సంభాల్ లెంగే' ప్రచార కార్యక్రమం

నవతెలంగాణ-సిటీబ్యూరో

అమతాంజన్ హెల్త్‌కేర్ 'దర్ద్ హమ్ సంభాల్ లెంగే' అనే కొత్త ప్రచారంతో రోజువారీ ఛాంపియన్లపై దష్టి సారిస్తోంది. 'ఈ ప్రచార కార్యక్రమం ద్వారా సమర్ధమంతమైన నొప్పి ఉపశమన సొల్యూషన్స్ అందిస్తున్నాం. నొప్పితో తమ ఉదాత్తమైన పనులను కొనసాగించడంలోను, ఎలాంటి పరిమితుల్లేకుండా సానుకూల ప్రభావాలు చూపడంలోనూ వారికి సహాయపడేందుకు, సాధికారత కల్పించేందుకు మేం కట్టుబడి ఉన్నాం' అని అమతాంజన్ హెల్త్‌కేర్ లిమిటెడ్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.శంభు ప్రసాద్ తెలిపారు.

అభిబస్ 54శాతం వృద్ధి నమోదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోని ప్రముఖ బస్ బుకింగ్ ప్లాట్ ఫారమ్‌లలో ఒకటైన అభిబస్, తమ ప్లాట్ ఫారంపై బస్సు బుకింగ్‌ల పరంగా ఇయర్ ఆన్ ఇయర్ 54శాతం పెరుగుదలను నివేదించింది. ఈ సందర్భంగా అభిబస్ సీఓఓ రోహిత్‌శర్మ మాట్లాడుతూ 'ప్రత్యేకంగా లాంగ్ వీకెండ్‌లో భారతీయులు తమ ప్రయాణ మార్గంగా బస్సులను ఎలా ఎంచుకుంటున్నారనేది తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది. గోవా, మనాలి, పాండిచ్చేరి వంటి ప్రముఖ విశ్రాంతి ప్రదేశాలపై ఆసక్తి పెరుగుతోంది. అయోధ్య, బనారస్, తిరుపతి వంటి పర్యాటక కేంద్రాల పట్ల కూడా మక్కువ పెరిగింది. సాహసం, ఆధ్యాత్మికతను సమానమైన ఉత్సాహంతో అన్వేషించే భారతీయుల విభిన్న ధోరణిని ఇది హైలైట్ చేస్తుంది' అని తెలిపారు.

సైన్స్ విద్యార్థులు ధర్నా



నవతెలంగాణ-ఓయూ

సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని బుధవారం ఓయూ సైన్స్ కళాశాల విద్యార్థులు ఓయు సైన్స్ కళాశాల నుంచి ఓయూ పరిపాలన భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు పరిపాలన భవన్ ఎదుట ధర్నా చేపట్టారు. విద్యార్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్న క్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రో.లక్ష్మీ నారాయణ ఇన్‌చార్జ్ వీసీ దష్టికి తీసుకు వెళ్లారు.దీనితో వాయిదా వేస్తామని అధికారుల హామీతో విద్యార్థులు వెనుదిరిగి వెళ్లారు.సాయంత్రం అధికారులు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

ఓయూ కొత్తపల్లి తిరుపతి జన్మదిన వేడుకలు..



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ మలిదశ ఉద్యమ నాయకుడు ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి జన్మదిన వేడుకలను వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, రీసెర్చ్ స్కాలర్స్ , విద్యార్థులు కలిసి ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో వివిధ విద్యార్థి నాయకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో ఆర్స్ కాలేజీ ఎదురుగా కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు. జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కొత్తపల్లి తిరుపతి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి సురేష్, వేణుగోపాల్, జోషి, రవి, రాజు, దినేష్, రాజు, లక్ష్మణ్, నవీన్, భాస్కర్, శ్రీను, స్వామి విద్యార్థులు పాల్గొన్నారు.